

# మనం

## ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం । 12 । అక్టోబర్ । 2023 । పేజీలు : 11


## ప్రభుత్వ వైద్యకళాశాలకు అంబులెన్స్

### అందచేసిన వివిసి ట్రస్ట్



**ఖమ్మం, అక్టోబర్ 11(మనం బ్యూరో):** వివిసి ట్రస్ట్ ద్వారా జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలకు ఉచితంగా అందజేసిన అన్ని సదుపాయాలు ఉన్న అంబులెన్స్ ను బుధవారం నూతన కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ చేతుల మీదుగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు కు అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏసీ, వెంటిలేటర్ లతో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా వివిసి ట్రస్ట్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ ను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది ప్రజా ప్రభుత్వం




**తెలంగాణ తెచ్చుకుంది దోపిడీదారుల కోసం కాదు**

**ఆరు గ్యారంటీ కార్డులతో ప్రజల్లోకి...**

**అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు**

**త్వరలోనే అభ్యర్థుల ప్రకటన**

**సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క**





**ఖమ్మం, అక్టోబర్ 11(మనం బ్యూరో) :**
రానున్నది ప్రజా ప్రభుత్వమేనని సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ తెచ్చుకుంది దొరలు. దోపిడీ దారుల కోసం కాదన్నారు. నాలుగున్నర కోట్ల ప్రజలుబాగు పడడానికి కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలోని మామిడితోటలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. టిఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రానికి కొత్తగా ఒక పరిశ్రమ, ఒక ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. సర్వీస్ సెక్షన్లో పనికొచ్చే వ్యవస్థలను తీసుకురావడంలో విఫలమైందన్నారు. పది సంవత్సరాల కాలంలో అభివృద్ధి పేరిట ఐదు లక్షల కోట్ల రూపాయల అప్పు, పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. మాటలు మాత్రం కోటలు దాటించే టిఆర్ఎస్ నాయకులు ఎన్నికలవేళ రాష్ట్రంలో పర్యటన చేస్తూ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలారా వీరి పట్ల జాగ్రత్త ఉండాలని, ఓటు మన భవిష్యత్తుకు ఉపయోగపడేది. అభివృద్ధికి పునాదిగా ఉపయోగపడే మన ఓట్లను మోసగాళ్లకు, దోపిడిదారులకు వేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్కు వేయాలని విజ్ఞప్తి చేశారు. టిఆర్ఎస్ పార్టీ ఎక్స్‌పైరీ డ్రగ్గా మారి బిఆర్ఎస్ గా రూపాంతరం చెందిందని, రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపితో చేతులు కలిపి తెలంగాణలో బిజెపికి బీ టీం గా పని చేస్తోందని ఆరోపించారు. దీనికి ఎంఐఎం పార్టీ వంత పాడుతూ భజన చేస్తోందన్నారు. దేశ సంపదను అదాని, బహుళ జాతి కంపెనీలకు దోచిపెట్టి ప్రధాని మోడీకి ఉపయోగపడే విధంగా మారిన బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్టేనన్నారు. తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ఎంపీలకు ఓట్లు వేస్తే ఢిల్లీలో బిజెపి ఆధ్వర్యంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాలకు మద్దతుగా ఓట్లు వేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల నమ్ముతున్న బిజెపికి మద్దతు ఇస్తున్న బిఆర్ఎస్ కు ఓట్లు వేద్దామా? అని ప్రశ్నించారు. తెలంగాణకు సిరుల బంగారం కురిపిస్తున్న సింగరేణి కాలరీస్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ చేస్తూ సంపదలను దోచుకుంటున్నాయని, హైదరాబాద్ చుట్టూ ఉన్న విలువైన భూములను టిఆర్ఎస్ ప్రభుత్వం 2లో..

## సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం

### కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, అక్టోబర్ 11(మనం బ్యూరో):** ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులతో ఎన్నికల ప్రక్రియపై కలెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెక్టోరల్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. శిక్షణా సామాగ్రి, చేయాల్సిన, చేయకూడని, చెక్ లిస్ట్ , హ్యాండ్ బుక్ లు పంపిణీ చేశామన్నారు. ఎన్నికల సజావు నిర్వహణకు సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. ఇదివరకే విడి విడిగా అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు, బుధవారం సంయుక్తంగా అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుండి రాష్ట్రంలో ఎన్నికల కోడ్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చాయని ఆయన అన్నారు. పబ్లిక్ స్థలాల్లో ప్రచార సంబంధ హోర్డింగులు, పోస్టర్లు తదితరాల 2లో..

# తెల్లం వెంకట్రావ్ గెలుపు ఖాయం

-మూడోసారీ బిఆర్ఎస్‌దే అధికారం

-ఎంపీ కవిత, ఎంఎల్‌సి తాతా మధు

-ముఖ్య కార్యకర్తల సమావేశానికి బాలసాని డుమ్మా

-చర్చనీయాంశమైన మనం కథనం

వివరాలు 4లో..

# బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

## తండాలను గూడాలను పంచాయతీలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే

## ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



**పెనుబల్లి /సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 11(మనం న్యూస్):** పెనుబల్లి మండల పరిధిలోని ముత్తగూడెం , కందిమల్ల బంజర, పాత కారాయి గూడెం, అగ్రవారం సూర్య బంజర తండా, గణేష్ పాడు తదితర గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు,. ఈ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కి మండల పరిధిలోని పలు గ్రామాలలో తండా ల్లో ప్రజలు ఎమ్మెల్యే సండ్రకు ఘన స్వాగతం పలికారు ,ఈ క్రమంలో డప్పు మేళా వాయిద్యాలతో పూల వర్షం కురిపిస్తూ తమ అభిమాన నేతపై అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ఎన్నికలు అనగానే బూకొంత వంది గ ంగిరె ద్ ్దల్లా మనముందుకు వస్తారు.వాళ్ల మాయమాటలు నమ్మి ఆగం కావోద్దు.కండ్ల ముందు అభివృద్ధి కన్పిస్తుంది.మీ ఇంటి లో అభ్యర్థిగా నేను నిత్యం మీ మధ్య మీతో మీ ముందు ఉన్నాను. గత పదేండ్లుగా చేసిన అభివృద్ధి ఇంతకుముందు లేదు.. తెలంగాణ రాకముందు కళ్యాణ లక్ష్మి లేదు.కేసీఆర్ కిట్లు లేవు.. ఆసరా లేదు.. ఉమ్మడి రాష్ట్రంలో తండాలను గూడెంలను పంచాయతీలు చేయాలని మీరేన్నో ధర్నాలు. ఉద్యమాలు చేశారు, కానీ గత పాలకులు మీ ఆశలపై నీళ్లు చల్లారు, కానీ తెలంగాణ రాష్ట్ర వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ఉన్న ప్రతి తండాను.ప్రతి గూడెల ను పంచాయితీలు చేశారు.. తండాల్లో మీ రాజ్యం తెచ్చారు.. ప్రతి తండాకు స్వచ్ఛమైన తాగునీళ్లతో పాటు ఇరవై నాలుగంటల కరెంటు ఇస్తున్నారు పని చేసే ప్రభుత్వాన్ని దీవించండి అని అన్నారు, కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు చెక్కిలాల మోహన్రావు, ఎంపీపీ లక్కినేని అలేఖ్య , బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మందలపు అశోక్ కుమార్, పలు గ్రామపంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.





## బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలి



**తిరుమలగిరి, అక్టోబర్11(మనం న్యూస్):** మున్సిపాలిటి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే గాదరి కిశోర్కుమార్ క్యాంప్ కార్యాలయం వద్ద గురువారం సమావేశం నిర్వహిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్. రఘునందన్రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసమావేశానికి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్కుమార్ హాజరైతున్నారని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటి ఛైర్మన్, మార్కెట్ ఛైర్మన్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పీఏసీఎస్ ఛైర్మన్, గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలులు, మార్కెట్ డైరెక్టర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, అనుబంధం సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ అభ్యర్థి విజయం ఖాయం



**తిరుమలగిరి, అక్టోబర్11(మనం న్యూస్):** రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ఆపార్టీ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్ అన్నారు. బుధవారం తిరుమలగిరి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో పటిష్ఠంగా ఉందని తెలిపారు. పార్టీ టికిట్ ఎవరికి వచ్చినా భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ వచ్చిన తర్వాత ప్రజలకు న్యాయం జరగలేదన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అందరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చ్చిన 6గ్యారెంటీలను అమలు చేస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల కార్యనిర్వహణ అధ్యక్షులు దరావత్ జుమ్మిలల్, కౌన్సలర్లు బాస్కర్, మండల కాంగ్రెస్ నాయకులు రామోజీ, యశ్వంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియామవళిని పాటించాలి

**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్11(మనం న్యూస్):** శాసనసభ ఎన్నికల కోడ్ ఉన్నందున ఎన్నికల నియామవళిని పాటించాలని ప్లైయింగ్ స్క్వాడ్ దారా శ్రీనివాస్ అన్నారు. బుధవారం జాజిరెడ్డిగూడెం మార్కెట్ యార్డు ముందు ఎన్హెచ్-365 పైన తిరుమలగిరి మండలం మర్రికుంటతండాకు చెందిన బానోతు రవికుమార్ ఎలాంటి ఆదారములు లేకుండా మొత్తం రూ. 150000/-లు స్విఫ్ట్ డిజైర్ కారులో నకిరేకల్ వైపు తీసుకెళ్తుండగా ఎన్నికల కోడ్ ఉన్నందున ఎన్నికల నియమావళి ప్రకారం పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల దృశ్య ప్రజలు రూ. 50వేలు మించి తీసుకెళ్లావద్దని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ బి. అంజిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, చైతన్యలు ఉన్నారు.

# సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)

తొలగింపు చేసినట్లు, ఎక్కడైనా ఇంకా దృష్టిలోకి వస్తే, వెంటనే తొలగించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లు క్రియాశీలం అయ్యాయన్నారు. చెక్ పోస్టులు పెట్టడం జరిగిందన్నారు. ఓటరును ప్రభావితం చేసే నగదు, ఆభరణాలు, మద్యం, వస్తువుల నియంత్రణకై పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. వారంలోగా మరణించిన, షిఫ్ట్ అయిన, డూప్లికేట్ ఓటర్ల జాబితా తయారుచేసి పీవో కి ఇవ్వాలన్నారు. వల్నరబులిటి మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. జాయింట్ అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ఓటింగ్ కు భయపడుతున్నవారిని, అభద్రతాభావాన్ని తొలగించి, నిర్భయంగా ఓటు వేసేలా చర్యలు చేపట్టాలని, ఓటరును భయపెట్టే వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్ సందర్శన చేయాలని, పోలింగ్ స్టేషన్లపై పూర్తి అవగాహన కల్గివుండాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి వసతుల విషయమై లోటుపాట్లు ఉంటే వెంటనే దృష్టికి తెచ్చి, వసతుల కల్పన పూర్తి చేయాలన్నారు. యువతతో బూత్ స్థాయి అవేర్ నెస్ బృందాలు ఏర్పాటుచేయాలని, ప్రతి సెక్టార్ పరిధిలో కనీసం 200 మందికి సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేయించి, యాప్ పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. గత ఎన్నికల్లో లో టర్న్ ఔట్ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు స్వీప్ కార్యక్రమాల ద్వారా చైతన్యం తెచ్చి, ఓటింగ్ లో పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు. క్రొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటయినచోట, పోలింగ్ కేంద్రాలు షిఫ్ట్ అయిన చోట ఓటర్లకు ఇట్టి విషయం తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. క్రొత్త ఓటర్లు ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా, బిఎల్ఓ ల ద్వారా ఓటు వివరాలు తెలుసుకొనెలా అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ ఏజెంట్ ల నియామకం పోలింగ్ కు 5 రోజుల ముందు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు, స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్ ఎన్నికల ప్రక్రియపై, పోలింగ్ కు ముందు, పోలింగ్ సందర్భంలో, పోలింగ్ తర్వాత చేయాల్సిన విధుల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, రిటర్నింగ్ అధికారులు, ఎసిపిలు, సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది ప్రజా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

అప్పనంగా అమ్మేస్తోందని ఆరోపించారు. ధరణిని తీసుకువచ్చి ప్రభుత్వ భూములను తన బినామీల పేరిట నమోదు చేస్తున్నారని, రాష్ట్రానికి ఆదాయం తీసుకొస్తున్న హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లాంటి రాష్ట్ర ఆస్తులను బిఆర్ఎస్ ప్రభుత్వం పనికిమాలిన సంస్థలకు లీజికి ఇచ్చి రాబోయే 30 సంవత్సరాల ఆదాయాన్ని దోపిడీ చేస్తోందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దళిత గిరిజనులకు చెందకుండా పక్కదోవ పట్టిస్తున్నారని, రాష్ట్రంలో 50% ఉన్న బీసీలకు బీసీ బందు పేరిట తూతూ మంత్రంగా నిధులు ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వడం ఇష్టంలేని టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తూ మూడు లక్షలు రూపాయలు గృహలక్ష్మి పేరిట ఇచ్చారని, అవి ఎన్నికల ముందు ఇవ్వడంతో ఇండ్ల నిర్మాణానికి ఏమాత్రం పనికి రాకుండా పోయాయని అన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన సందర్భంగా ప్రజలందరూ ఈ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్న దోపిడిదారులను తరిమికొడతామని చెప్పారని, జరగబోయే ఎన్నికల్లో ప్రజలు దోపిడి దారులను తరిమికొట్టే విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. తొలుత పార్టీ బూత్ లెవల్ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు.



# పశువు గర్భ కోసం చికిత్స శిబిరం

**వైరా రూరల్, అక్టోబర్ 11(మనం న్యూస్):** మండల పరిధిలోని దాచాపురం గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ వైరా వారి ఆధ్వర్యంలో పశువుల గర్భకోశ వ్యాధులు చికిత్స శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. పాడి రైతులకు నూతనంగా ప్రవేశపెట్టిన లింగ నిర్ధారణ వీర్యం ద్వారా 98% కేవలం ఆడదూడలు మాత్రమే పొందుపరకమును గురించి వివరించారు. 19 గర్భ కోసం చేశారు. సాధారణ చికిత్సలు వైద్యం చేయడం జరిగినది. 23 గోడలకు నత్తల నివారణ నిర్వహించారు. గోపాలమిత్ర సూపర్ వైజర్ లక్ష్మణ చారి జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ రామలింగ స్వామి గోపాల మిత్రులు ఎస్కే సమాద్మియా ఎస్.కె కాసిం జి నరేష్ బి వెంకయ్య ఈ ప్రభాకర్ బి కృష్ణయ్య డి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు రెవెన్యూ అధికారులు కేసీఆర్ కు తొత్తులు

**బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్**

**– ఎన్నికల్లో డబ్బు,మద్యం ప్రభావాన్ని అరికట్టాలి**

**– బీసీలకు 60–70 అసెంబ్లీ సీట్లు కేటాయిస్తాం**





**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 11 (మనం ప్రతినిధి):** వచ్చే ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా మారి వ్యవహరించే పోలీసు,రెవిన్యూ అధికారులపై త్వరలోనే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం కొత్తగూడెంలో పార్టీ నిర్వహించిన ఎన్నికల శంఖారావం సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో జరిగే అవినీతి అక్రమాలను అరికట్టడంలో పోలీసులు విఫలమైతే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. పోలీసు ఇంటలిజెన్స్ అధికారులు ముఖ్యమంత్రి కేసీఆర్ కు తొత్తులుగా మారారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో మద్యం,డబ్బు పంపిణీపై ఎన్నికల సంఘం పకడ్బందీగా చర్యలు తీసుకొని అరికట్టాలన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే బీసీ,ఎస్సీ,ఎస్టీలకు పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్,బీజెపి పార్టీలు బీసీల ఓట్లు వేయించుకొని గద్దెనెక్కుతున్నారు కానీ, బీసీలకు అసెంబ్లీ సీట్లు కేటాయించడంలో వివక్ష చూపుతున్నాయన్నారు.

**బిసిలకు సముచిత స్థానం....**

రాబోయే ఎన్నికల్లో బీసీలకు 60–70 అసెంబ్లీ సీట్లు తమ పార్టీ కేటాయిస్తుందని అన్నారు.పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఇసుక అక్రమ ర్యాంపులు, భూదందాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అధికార అహంతో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కుమారుడు వనమా రాఘవ రౌడీయిజం, గూండాయిజం బెదిరింపులతో ఓ కుటుంబంలో నలుగురు ఆత్మహత్యకు కారకులయ్యారని అన్నారు. భద్రాచలం అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రూ.100 కోట్ల నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు? భద్రాచలం రామయ్యను కన్నెత్తి చూడని తండ్రి కొడుకులు కేసీఆర్, కేటీఆర్ ను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కిన్నెరసాని తాగునీటి పథకం పైపులైన్ల లీకేజీ మరమ్మతులకు కోట్లాది రూపాయలు నిధులు దుర్వినియోగం చేశారన్నారు. కొత్తగూడెంలో విమానాశ్రయం, మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తానన్న ముఖ్యమంత్రి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేయుటకు ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి లేదన్నారు. బొగ్గు రవాణా ద్వారా వందల కోట్ల ఆదాయం వస్తున్నా, కొత్త రైల్లు ఏర్పాటు చేయకపోగా,ఉన్న రైలు మార్గాలను తొలగిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం, ఎంపీలు మౌనం వహించి కేంద్రాన్ని ప్రశ్నించడం లేదని విమర్శించారు. బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే లక్షలాది మంది రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులందరిని పర్మనెంట్ చేస్తామన్నారు.బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు చేస్తామని హామీ ఇచ్చారు.ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ స్థాయిలో విద్యనందించి విదేశాల్లో చదివేలా ప్రత్యేక విద్యా ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు.ప్రభుత్వ కాంట్రాక్టులన్నీ జనాభా నిష్పత్తి ప్రకారంపంచుతామన్నారు. కొత్తగూడెం పట్టణానికి మిషన్ భగీరథ నీళ్ల వస్తలేవన్న ఆయన కిన్నెరసాని మురికి నీరు వస్తుందని విమర్శించారు.

**99 శాతం ఉన్న బహుజనులు రాజ్యమేలాలి....**

జనాభాలో 99 శాతం ఉన్న బహుజనులు రాజ్యమేలాలని, ఇప్పటికీ బహుజనులు భయం భయంగా జీవిస్తున్నారని, ఇది ఎంతమాత్రం సహించరాని విషయమని , 99 శాతం ఉన్న బహుజనులు వారి ఓట్లు వారికి వేసుకుని బహుజనులు రాజ్యాధికారం దక్కించుకోవాలని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఎక్కడ చూసినా బహుజనుల మీదనే అక్రమ కేసులను బనాయిస్తున్నారని, జిల్లాలో మగ్గిపోయేది కూడా ఎస్సీలు, ఎస్టీలు బీసీ లేనని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బహుజనులు ఎన్నికల సమయంలో వచ్చే మందు డబ్బుకు ఆశ పడవద్దని, ఒక్క ఓటు కూడా విలువైనదేనని, బహుజనల బిడ్డలను అసెంబ్లీకి పంపి వడ్డించేవాడు మనవాళ్లు ఉండేటట్లు చూసుకోవాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ర్యాలీ ఓల్డ్ బస్టాండ్ నుండి మొదలైన ర్యాలీ సూపర్ బజార్, ఆర్టీసీ కొత్త బస్టాండు మీదుగా కొత్తగూడం క్లబ్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ర్యాలీలో వేలాది మంది పార్టీ శ్రేణులు, భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి యెర్రా కామేష్, జిల్లా అధ్యక్షులు ఇర్పా రవికుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండి రమణి, స్వెరోస్ జిల్లా అధ్యక్షుడు హరిబాబు,సాయి, సిర్ల.మణిసాయి, అల్లకొండ శరత్ పాల్గొన్నారు.

# రూ.50 వేల నగదు తీసుకెళ్లేందుకే అనుమతి

డిసెంబర్ 5 వరకు ఎన్నికల కోడ్ : కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 11(మనం బ్యూరో) :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 9న విడుదల అయినందున, అప్పటి నుండి డిసెంబర్ 5 వరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్, నిబంధనలు అమల్లోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో అన్నారు. ప్రజలు ఎన్నికల కోడ్ ముగిసే వరకు రూ. 50 వేల వరకే నగదు తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుందని ఆయన తెలిపారు. ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకొని వెళ్లవద్దని ఆయన అన్నారు. ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే అట్టి మొత్తం సీజ్ చేసి, జిల్లా ట్రెజరీ అధికారుల వద్ద జమచేస్తారని ఆయన తెలిపారు. సరైన ఆధారాలను చూపిస్తే తిరిగి ఇచ్చేస్తారని, అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు నగదును తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో నగదును తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. అధికారులకు ఆధారాలుగా, నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి, వస్తువులు, ధాన్యం విక్రయం నగదు అయితే సంబంధిత బిల్లు, భూమి విక్రయించిన సొమ్ము అయితే డాక్యుమెంట్లు, వ్యాపారం, సేవల నగదు అయితే లావాదేవీల వివరాలు చూపించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు, ఆధారాలు పొంది దరఖాస్తు చేసుకోవడానికి నూతన కలెక్టరేట్ మొదటి అంతస్థులోని జిల్లా వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారిణి ఏ. విజయ కుమారిని కాంటాక్ట్ నెం. 9492104983 సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని తనిఖీ చేసిన వైద్యాధికారి

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 11(మనం న్యూస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎర్రగుంట వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక, మండలంలో విస్తృతంగా పర్యటించి మిషన్ ఇంద్రధనస్సు(మిగిలిపోయిన చిన్నపిల్లలకు టీకాలు వేయడం) కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని సబ్ సెంటర్లను తనిఖీ చేశారు. అనంతరం చిన్నపిల్లలకు టీకాలు వేసుకున్నారా ? లేదా ?అని అబ్జర్వేషన్ చేశారు. డాక్టర్ తన్నాయ, ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మిషన్ ఇంద్రధనస్సు ను పరిశీలించారు. అదేవిధంగా అన్నపురెడ్డిపల్లి లోనే కేజీబీవీ బాలికల పాఠశాలను టీ టీ డబ్ల్యు, ఆశ్రమ బాలికల పాఠశాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. పిల్లలకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. తరువాత పిల్లలను ఆరోగ్య విద్య పై పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పీహెచ్ఓ పుల్లమ్మ పి హెచ్ ఎం రాణి, హెచ్ ఈ ఓ పి కృష్ణయ్య, డిపిఎంఓ వెంకటేశ్వరరావు, హెచ్ వి సౌరా రాణి, ఎం సి హెచ్ పి సోనియా, ఎం పి హెచ్ ఓ కోటేశ్వరరావు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## వైరా నియోజకవర్గ పరిధిలో ముగిసిన బూత్ కమిటీల ఏర్పాటు



**వైరా, అక్టోబర్ 11(మనం న్యూస్:** వైరా నియోజకవర్గ పరిధిలోని వైరా కొణిజర్ల, కారేపల్లి, ఏన్కూరు, జూలూరుపాడు మండలాల బూత్ కమిటీలు ఏర్పాటు పూర్తి చేశారు . ఖమ్మంలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ నివాసంలో మండలాల వారిగా బూత్ కమిటీలు ఏర్పాటు చేశారు .ఈ బూత్ కమిటీల ఏర్పాటు కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే రాములు నాయక్ సూచనలతో నియోజకవర్గంలో బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని ,ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోయి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ముందుకు పోవాలన్నారు .రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంపీ నామా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో జరిగిన అన్ని మండలాల బూత్ కమిటీల ఏర్పాటు పర్యవేక్షణ పూర్తి చేయడం జరిగిందని బూత్ కమిటీ సభ్యులందరూ ఆయ బూతుల పరిధిలో పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా జడ్జి ని కలిసిన మధిర బార్ అసోసియేషన్



**మధిర, అక్టోబర్11(మనం న్యూస్):** ఖమ్మం ప్రిన్సిపల్ జిల్లా. సెషన్స్ జడ్జి బి ఎస్ జగ్జీవన్ కుమార్ ని మధిర బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మధిరలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు చేయటానికి సహకరించి కృషి చేసినందుకు జిల్లా జడ్జి ని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి బిఎస్ జగ్జీవన్ కుమార్ మాట్లాడుతూ మధిరలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టును సాధ్యమైనంత తొందరగా ఏర్పాటు చేయడానికి , అదేవిధంగా కొత్త భవనాల నిర్మాణానికి గాను తన వంతు సహకారాన్ని అందిస్తానని బార్ అసోసియేషన్కు హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ కొల్లి సత్యనారాయణ, ఖమ్మం అసోసియేషన్ అధ్యక్షులు దిరిశాల కృష్ణారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు భోజట్ల పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు సుంకుమోహన్రావ్, నంబూరు జనార్ధన్ రావు, ఏడు నూతల శ్రీనివాసరావు, నెల్లూరు రవి పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బిల్ వర్మను కలిసిన కేవీ రంగాకిరణ్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 11 (మనం ప్రతినిధి):** కేంద్ర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి బి ఎల్ వర్మను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె వి రంగా కిరణ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బుధవారం పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో జరిగిన సింగరేణి ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్ ప్రభావిత బాధితుల సమావేశానికి హాజరైన ఆయన్ని కె.వి.రంగా కిరణ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా తో సత్కరించారు. అనంతరం ఖమ్మం పార్లమెంటు కోర్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.

# తెల్లం వెంకట్రావు గెలుపు ఖాయం

**మూడో సారీ బిఆర్ఎస్ దే అధికారం**
**ఎంపీ కవిత, ఎంఎల్సి తాతా మధు**
**ముఖ్య కార్యకర్తల సమావేశానికి బాలసాని డుమ్మా.....**

**భద్రాచలం, అక్టోబర్ 11( మనం న్యూస్):** భద్రాచలంలో వెంకట్రావ్ గెలుపు ఖాయమని, మూడోసారీ బిఆర్ఎస్దే అధికారమని ఎంపీ కవిత, ఎంఎల్సి తాతా మధు పేర్కొన్నారు. భద్రాచలం మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం కేకే పంక్షన్ హాల్లో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జి తాత మధుసూదన్, భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాలోతు కవిత మాట్లాడుతూ భద్రాచలంలో ఈ సారి తెలంగాణ జెండా ఎగరవేయాలని డా. వెంకట్రావుని అసెంబ్లీ కి పంపించి కెసిఆర్ మన్ననలు పొందాలని అన్నారు. తాతా మధు మాట్లాడుతూ ఈ సారి కెసిఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని అన్నారు. భద్రాచలం అభివృద్ధి అనేది మీ చేతులలో ఉందని, ఎటువంటి అపోహలకు తావివ్వకుండా డాక్టర్ తెల్లం వెంకట్రావుని గెలిపించుకుంటే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అలాగే భద్రాచలం పట్టణానికి సంబందించిన వివిధ పార్టీలకు సంబంధి ంచిన సుమారు 100 కుటుంబాలు పైన బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి కెసిఆర్ చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరారు. వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని,మండల సీనియర్ నాయకులు,ఉద్యమ నాయకులు సిద్దులు,మండల అధ్యక్షకార్యదర్శులు అరికెల తిరుపతి రావు,కొండిశెట్టి కృష్ణమూర్తి, మండల నాయకులు మహిళా నాయకురాలు గంగా భవాని,నాయకులు తాండ్ర రమణారావు, బొల్లి శెట్టి రంగారావు, మండల ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, చింతాడి చిట్టిబాబు , ఎండీ నవాబ్, యూత్, మహిళా, కార్మిక,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**బాలసాని డుమ్మా– మనం కథనంపై తీవ్ర చర్చ**

భద్రాచలం పట్టణంలో బుధవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ డుమ్మా కొట్టినట్లు తెలిసింది. బుధవారం నాడు మనం దినపత్రికల్లో కాంగ్రెస్ లోకి మాజీ ఎమ్మెల్సీ బాలసాని అనే కథనం సంచలనం రేపింది. నాయకులు, కార్యకర్తల్లో అనేక సందేహాలు, అనుమానాలను రేకెత్తించింది. బుధవారం జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశానికి బాలసాని వస్తారా ...!రారా... అనే సందిగ్ధం అందరిలోనూ కనిపించింది. ఆ సమావేశానికి బాలసాని రాకపోవటంతో మనం దినపత్రికలో వచ్చిన కథనంపై నాయకులు, కార్యకర్తలు చర్చించుకున్నట్లు తెలిసింది. బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు ఈ సమావేశం ద్వారా స్పష్టం చేస్తుందని, మనం దినపత్రికలో వచ్చిన కథనం వాస్తవమని ప్రజలు, నాయకులు, కార్యకర్తలు భావిస్తున్నారు.

## పొంగులేటి అనుచరుల ఆత్మీయ సమావేశం



**పాల్వంచ, అక్టోబర్ 11 (మనం న్యూస్):** మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానుల, అనుచరుల ఆత్మీయ సమావేశం పాల్వంచ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వూకంటి గోపాలరావు మాట్లాడుతూ కార్యకర్తలు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తూము చౌదరి ,తుమ్మల శివారెడ్డి ,అయిత గంగాధర్ ,తాళ్ళూరి సత్యనారాయణ , తాళ్లూరి షణ్ముఖ చారి , ఆరుద్ర సత్యనారాయణ ,సమ్మెట వెంకట అప్పారావు ,బట్టు లక్ష్మణ్ నాయక్,శశి, మద్దినేని నవీన్ ,శ్రీరాములు, బాధర్ల జోషి ,ధర్మసోత్ ఉపేందర్ నాయక్,నాగిరెడ్డి ,జీవన్ రెడ్డి సోమా వెంకటరెడ్డి భీమిరెడ్డి లక్ష్మి రెడ్డి ,శ్రీలత రెడ్డి ,పసుపులేటి ప్రభాకర్ ,ఇజ్జగాని రవిగౌడ్, పాత పాల్వంచ నవీన్,కృష్ణా మూర్తి,శివ,రేఖ అప్పారావు,ప్రసాద్,తదితర గ్రామల,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి శ్రీనన్న అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

– అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికి వివరించండి – బూత్ కమిటీల నియామకంలో..సోయం రాజారావు

**చర్ల, అక్టోబర్ 11(మనం న్యూస్ ):** మండల కేంద్రంలో బుధవారం బిఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ బూత్ ఇన్చార్జిల నియామకాలు చేపట్టారు. బూత్ కమిటీల సమావేశం నిర్వహించుకొని, 100 ఓట్ల కు ఒక ఇంచార్జి లను ఎన్నుకున్నారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షులు సోయం రాజారావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం లో బిఆర్ఎస్ జండా ఎగురవేసే దాకా నిదురపోవద్దని టిఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. బూత్ కమిటీలు ఇప్పటి నుంచే తమ పనిని ప్రారంభించాలని, ఎన్నికలకు ఇంకా కొన్ని రోజుల సమయం మాత్రమే ఉందన్నారు. పోలింగ్ బూతుల పరిధిలో ప్రభావం కలిగిన వ్యక్తులు ఉంటారని, అలాంటి వారిని గౌరవించి పార్టీ కోసం పని చేసేలా ముందుకు నడవాలని అన్నారు. అంతిమంగా రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో డాక్టర్ తెల్లం వెంకట్రావు ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి తీసుకెళ్ళాలి అన్నారు. గతంలో జరిగిన తప్పిదాలు మళ్లీ జరగకుండా చూసుకోవాలని పార్టీ గెలవడానికి ప్రతి ఒక్క ఓటు విలువైనదని ప్రతి కార్యకర్త ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసే విధంగా కృషి చేయాలన్నారు.



కెసిఆర్ ముచ్చటగా మూడవసారి ముఖ్యమంత్రి కానున్నారని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుండటమే కాకుండా అభివృద్ధిని కూడా చేసిన వ్యక్తి అని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోవడం జరిగిందని ఈసారి అలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఎంపీపీ గీద కోదండరామయ్య మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏంటని ఆయన ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో తెల్లం వెంకట్రావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లంక రాజు, అధికార ప్రతినిధి ఈర్స వడ్ల రాము, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునారావు, యూత్ అధ్యక్షులు కాకి అనిల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటమల్ల వరప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షులు దొడ్డి సూరిబాబు, సీనియర్ నాయకులు ఎస్ డి అజీజ్, దొడ్డి తాతారావు, తడికల, గొర్ల రాజబాబు, సోషల్ మీడియా ఇన్చార్జ్ పంజా రాజు మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం ఎన్నికల ప్రచారం నిర్వహించాలి
## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**మణుగూరు, అక్టోబర్ 11 (మనం న్యూస్) :**

మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని పద్మశాలి భవన్ నందు బిఆర్ఎస్ పార్టీ పట్టణ ముఖ్య కార్యకర్తలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైందని ఎన్నికలకు ఇంకా 46 రోజులు మాత్రమే సమయం ఉన్నదని, ఈ లోపు బూత్ ఇంచార్జ్ లు 100 ఓటర్లు ఇంచార్జ్ నిర్లక్ష్యం వహించకుండా కష్టపడి పని చేసి బిఆర్ఎస్ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి ఇంటా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన వారే ఉన్నారని సంక్షేమ పథకాల జాబితాలతో ప్రచారం చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ గెలుపునకు ఏ శక్తి ఆపలేదని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గ రూపురేఖలు మారుస్తామన్నారు. ప్రజల ఆశీర్వాదం సమిష్టి కృషితో గెలుపు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపగడపకు వివరించాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశంచేశారు ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు, సీఎం కేసీఆర్ పాలన మరోసారి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

# అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**దమ్మపేట, అక్టోబర్ 11(మనం న్యూస్) :** దమ్మపేట మండలం అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయురాలు, విద్యార్థినులు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. శుక్రవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలకు సెలవు ఇస్తున్న నేపథ్యంలో అంకపాలెం ఆశ్రమ పాఠశాలలో ముందస్తుగా బతకమ్మలు పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. తెలంగాణ సాంస్క ృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు తోలెం వెంకటేశ్వర్లు , ఉపాధ్యాయులు శ్రీనివాస రావు రమణ శ్యామల వెంకట రమణ రామకృష్ణ కాంతమ్మ అనూష దేవి రజిని లత సత్యవతి సరస్వతి నాగమణి కుమారి . తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు వాయిదా

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 11 (మనం ప్రతినిధి):** తెలంగాణా రాష్ట్రంలో ఈనెల 28వ తేదీన జరగవలసిన సింగరేణి ఎన్నికలను హైకోర్టు వాయిదా వేసింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమ ఎన్నికలను వాయిదా వేయాలన్న సింగరేణి అభ్యర్థనను హైకోర్టు అంగీకరించింది. సింగరేణి ఎన్నికలు డిసెంబరు నెల 27వ తేదీన నిర్వహించాలని హైకోర్టు పేర్కొంది. నవంబర్ 30వ తేదీలోపు ఓటర్ లిస్ట్ రెడీ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.కేంద్ర కార్మికశాఖ ఈనెల 28వ తేదీన సింగరేణిలో ఎన్నికలు జరపడానికి సిద్ధం అయ్యింది. అయితే ఎన్నికలపై హైకోర్టు డివిజన్ బెంచ్ లో అప్పీల్ చేసిన సింగరేణి యాజమాన్యం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న కారణంగా సింగరేణి ఎన్నికలు వాయిదా వేయాలని కోరింది. తాము అక్టోబర్ లో ఎన్నికలపై సింగిల్ జడ్జ్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చెయ్యాలని కోరటం లేదని, కేవలం గడువు పొడిగించాలని కోరుతున్నామని సింగరేణి ధర్మాసనానికి విజ్ఞప్తి చేసింది.అసెంబ్లీ ఎన్నికల కారణంగా అధికారులు సహకరించలేరని, మొత్తం 15 యూనియన్లకు 13 యూనియన్లు వాయిదాకు అంగీకరిస్తున్నాయని పేర్కొంది. అయితే సింగరేణి అభ్యర్థనను విన్న హైకోర్టు ధర్మాసనం అందుకు అంగీకారం తెలిపింది. అక్టోబర్ లోగా సింగరేణి గుర్తింపు సంఘానికి ఎన్నికలను నిర్వహించాలని సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ సింగరేణి యాజమాన్యం అప్పీల్ పిటిషన్ దాఖలు చేయగా విచారించిన మేరకు తీర్పునిచ్చింది. ఇదిలా ఉండగా గత సంవత్సరం నుండి సింగరేణి ఎన్నికల వివాదం కొనసాగుతుంది. ఎన్నికల నిర్వహణపై గడువు పొడిగిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికీ మూడుసార్లు హైకోర్టు గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక తాజాగా మరోమారు ఎన్నికలు వాయిదా వేసిన హైకోర్టు ధర్మాసనం సింగరేణి ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని ఆదేశించింది.ఎన్నికలకు సహకరిస్తామని రేపటిలోగా హామీ పత్రం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వర్కర్స్ యూనియన్ లను ఆదేశించిన కోర్టు కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని పేర్కొంది. హైకోర్టు ఆదేశాల మేరకు డిసెంబర్ నెలలో 27వ తేదీన సింగరేణి ఎన్నికలు నిర్వహించనున్నారు.



# కేంద్ర సహాయ మంత్రిని కలిసిన బిజెపి నాయకులు

**దమ్మపేట, అక్టోబర్ 11 (మనం న్యూస్):** ఖమ్మం పార్లమెంట్ కోర్ కమిటీ సమేశానికి కేంద్ర సహాయ మంత్రి మరియు ఈశాన్య రాష్టాల అభివృద్ధి మంత్రి బిఎల్ వర్మ ముఖ్య అతిధి గా విచ్చేసిన సందర్భంగా ఆయనను మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఎల్ వర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్టం లో అవినీతి ప్రభుత్వన్ని అంత మొందించాలని, వారసత్వ రాజకీయాలకి స్వస్తి పలకాలని వారు పిలుపునిచ్చారు. అలాగే గ్రీన్ ఫీల్డ్ హైవే సత్తుపల్లి, అశ్వారావుపేట ప్రజల సౌకర్యార్థం ఎగ్జిట్ కోసం అశ్వారావుపేట అసెంబ్లీ బిజెపి కన్వీనర్ గొట్టిపూల దుర్గా శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ కొలికపోగు ముసలయ్య కలిసి వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించి కేంద్ర రోడ్లు రవాణా మంత్రి నితిన్ గడ్కరికి ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సమస్యని తక్షణమే పరిష్కరించారు. ఈ సమస్యని పరిష్కరించినందుకు దమ్మపేట మండల బిజెపి వారికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా బిజెపి పదధికారులు రంగా కిరణ్, శ్యాంసుందర్, చింతలచెరువు శ్రీనివాస్ పాల్గొన్నారు



# చనిపోయిన ప్రజల గుండెల్లో నిలిచిపోయారు

- కార్యకర్తల ధైర్యం రాంరెడ్డి వెంకట్ రెడ్డి
- మా పుట్టుక కాంగ్రెస్ మా చావు కాంగ్రెస్ లోనే
- ఆత్మీయ సమ్మేళనంలో రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి
- పాలేరు నుంచి 4000 పైచిలుకు హాజరు



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 11(మనం న్యూస్):** చనిపోయిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి రాంరెడ్డి వెంకట్ రెడ్డి అని రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం పంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురంలో గల టి. సి .వి రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు అభిమానుల ఆత్మీయ సమ్మేళనం బైరు హరినాథ్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటుచేసిన చిత్రపటానికి పెద్ద ఎత్తున హాజరైన అభిమానులు, నాయకులు పూలు వేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో చరణ్ రెడ్డి మాట్లాడుతూ... కుటుంబ సభ్యులకు కష్టం వచ్చినా ఆగుతారేమోగాని కార్యకర్తకు కష్టం వస్తే అర సెకను కూడా ఆలస్యం చేసేవారు కాదన్నారు. శత్రువు సైతం సాయం కోసం వస్తే కాదు అనకుండా తోడ్పాటుగా నిలిచిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. పాలేరు నియోజకవర్గ అభివృద్ధిలో వెంకన్న పాత్ర ఎంతో కీలకమైంది అన్నారు.లంబాడి సోదరీ ,సోదరీమణులు వెంకన్న అంటూ ఆప్యాయంగా పిలుచుకునే వారని ఆయన కూడా అదే ఆప్యాయత అనురాగాలను పంచేవారని గుర్తు చేసుకున్నారు. వెంకట్ రెడ్డి అంటే వ్యక్తి కాదు ఓ శక్తి ఇప్పటికీ.. ఎప్పటికీ ప్రజల గుండెల్లో తన స్థానం పదిలమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేసిన నాడే మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. మా పుట్టుక కాంగ్రెస్ మా చావు కూడా కాంగ్రెస్ తోనే ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం అభిమానులు నాయకులు మాట్లాడుతూ రాంరెడ్డి వెంకట్ రెడ్డి తో ఉన్న అనుబంధం, ప్రజల పట్ల ఆయన చూపే నిబద్ధత, గ్రామాల అభివృద్ధికై చేసిన కృషిని యాది చేసుకున్నారు. పాలేరు నియోజకవర్గం నుంచి సుమారు 4000 మంది అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధా కిషోర్, వెంకట్ రెడ్డి అభిమాని నంద్యాల రవీందర్ రెడ్డి, జడ్పిటిసి బెల్లం శ్రీను , మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పందిరి పద్మావతి , సర్పంచులు ఎరసాని శివారెడ్డి, ముత్యం చిన్న కృష్ణారావు, గోనే భుజంగ రెడ్డి, మౌనిక, రాజు, గూగులోత్ మోహన్, లోడిగా వెంకటరమణ ,ధరావత్ వెంకట్, ఉపేందర్, ఖాదర్ బాబు ,ఎంపిటిసి లింగయ్య, పాలేరు నాయకులు మట్ట గురవయ్యా, మద్ది వీరారెడ్డి, బోడ వెంకన్న, కందుకూరి వెంకటనారాయణ, కొర్ని సీతారాములు, బానోతు కిషోర్ నాయక్ , భూక్య సురేష్ నాయక్, హరి నాయక్, ఆరంపుల రామయ్యా, బోయిన వేణు,, పాపా నాయక్,, బసు నాయక్, మంచా నాయక్, కరీం, శ్రీశైలం, చింతలపాటి రాజశేఖర్, భూక్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విరాళాలతో బోరు పునరుద్ధరణ



**కారేపల్లి, అక్టోబరు 11 (మనం న్యూస్):**

కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు విరాళాలతో బుధవారం పునరుద్ధరించారు. కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన బోరులోని మోటారు పాడైపోవడంతో విద్యార్థులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఈ విషయాన్ని గమనించిన కళాశాల ప్రిన్సిపాల్ మీటకోట, అధ్యాపక బృందం బోరును పునరుద్ధరించేందుకు ముందుకు వచ్చారు. ఇటీవల కాలంలో కళాశాలలో అధిక శాతం అధ్యాపకులు రెగ్యులర్ కావడంతో తమవంతుగా విరాళాలతో కళాశాలలో నిరుపయోగంగా పడి ఉన్న బోరుకు ఇరవై ఐదువేల వ్యయంతో కొత్త మోటర్ కొనుగోలు చేసి పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అధ్యాపకులు తీసుకున్న తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడమే కాకుండా తమ కష్టాలను సైతం తీర్చేందుకు ముందుకు వచ్చిన అధ్యాపక బృందానికి ఉపాధ్యాయులు సైతం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రరియన్ మోహన్, అధ్యాపకులు మల్లిక, జయప్రకాశ్, దుర్గాప్రసాద్, వనిత, పార్థసారధి, రమ, లక్ష్మీనారాయణ, రాంబాబు, యాకయ్య, ఖాసీం, బాబురావు, కవిత, కృష్ణవేణి, పాషా, సుధీర్, సతీష్, బోధనేతర సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ తోనే మా ప్రయాణం

### –పూసుకుప్ప గ్రామ ప్రజల తీర్మానం



**చర్ల, అక్టోబర్ 11(మనం న్యూస్ ) :** ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి వచ్చానంటూ తమ గ్రామంలో మీటింగ్ ఏర్పాటు చేసి తమ అనుమతి లేకుండా పార్టీ కండువాలు వేసిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య తీరును పూసుగుప్ప గ్రామస్తులు తప్పుపట్టారు. గ్రామస్తులందరూ చర్చించుకుని సెప్టెంబర్ 27వ తేదీన సిపిఎం పార్టీలో చేరిన విషయం చర్ల మండల ప్రజలకు తెలిసిందే. సెప్టెంబర్ 27వ తేదీన తాము తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని గ్రామం మొత్తం సిపిఎం పార్టీలోనే కొనసాగాలని నిర్ణయం తీసుకుందని ఆ నిర్ణయానికి అందరం బద్దులై ఉన్నామని గ్రామస్తులు తెలిపారు. అక్టోబర్ 9వ తేదీన భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య పూసుగుప్ప గ్రామంలో పర్యటనకు వచ్చి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నాము అని మీటింగ్ ఏర్పాటు చేశారని, ఆ మీటింగ్ కి హాజరైన గ్రామస్తుల అనుమతి లేకుండానే మెడలో కాంగ్రెస్ కండువాలు వేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారని తెలిపారు. ఈ విధంగా ప్రకటించడం సరైన పద్ధతి కాదని పూసుకుప్ప గ్రామం మొత్తం సిపిఎం పార్టీలోనే కొనసాగాలని నిర్ణయించుకున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే బ్రహ్మచారి, తాటి కన్నారావు, పండ ధర్మయ్య, నాగేశ్వరరావు, ఇర్పా చలపతిరావు, ఇర్పా చంద్రరావు, తాటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# 19.5 లక్షల విలువ గల 78 కిలోల గంజాయి పట్టివేత

..భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్

**భద్రాచలం ,అక్టోబర్ 11( మనం న్యూస్):** బుధవారం ఉదయం ఆర్టిఏ చెక్ పోస్ట్, కూనవరం రోడ్ , భద్రాచలం వద్ద పివిఎన్ రావు ఎస్ఐ,పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయి దొరికింది. వరంగల్ కు చెందిన కందిపెల్లి మహేష్ అందాసు హరీష్ లు బెలినో కార్ లో 40 కిలోల గంజాయి ఇట్టి కార్ వెనుకాలే వరుసగా టాటా ఇండిగో కార్ లో 38 కిలోల గంజాయి తో చిత్రకొండ, మల్కానగిరి జిల్లాకు చెందిన సంజీవ్ కుమార్ భాత్ర ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులలోనీ సీలేరు వద్ద కొనుగోలు చేసి హైదరాబాద్ లో అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు భద్రాచలం ఎస్పి పంకజ్ తెలిపారు .మరో ముగ్గురు టాటా ఇండిగో కారు దూకి పారిపోయారని, వారి వివరాలు తెలుసుకునగా సీలేరుకు చెందిన పంగి బాబు, కూర పూర్ణ సునీల్ అని తెలిసిందన్నారు. ఇట్టి గంజాయిని హైదరాబాదు లోని ఓల్ సిటీ కి చెందిన నందక్క అనే మహిళకు అమ్మ డానికి వెళ్తున్నట్టుగా నేరం ఒప్పుకున్నారని తెలిపారు. కారు ఓనర్లపై కూడా కేసు నమోదు చేయడం జరిగింది. మొత్తం 78 కిలోల గంజాయి పట్టుకొనగ ఇట్టి పట్టుబడిన గంజాయి విలువ 19.5 లక్షలు ఉంటుంది.



నేరస్తుల వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు కూడా సీజ్ చేయడం జరిగింది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగింది.

# 'ప్రగతి స్కాలర్ షిప్' కు దరఖాస్తు చేసుకోండి

–జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 11 (మనంప్రతినిధి):** ఇంజనీరింగ్, డిప్లొమా నందు 2023–24 విద్యా సంవత్సరం లో అడ్మిషన్లు పొందిన విద్యార్థినులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 'ప్రగతి స్కాలర్ షిప్' లకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభావంతులైన బాలికల కొరకు ఉన్నత సాంకేతిక విధ్యను ప్రోత్సహించేందుకు గాను 'అఖిల భారత సాంకేతిక విధ్యా మండలి' వారు ఇంజనీరింగ్, డిప్లొమాలో మొదటి సంవత్సరం అడ్మిషన్ తీసుకున్న వారికి సంవత్సరానికి 50,000 [illegible] 3సంవత్సరాలకు1లక్ష50 వేల రూపాయలను, ఇంజనీరింగ్ వారికి 4 సంవత్సరాలకు 2లక్షల చొప్పున ఆయా విద్యార్థినీల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చెయ్యటం జరుగుతుందని. ఈ స్కాలర్ షిప్ లు పొందటానికి సంవత్సర ఆదాయం 8లక్షల లోపు కలిగిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, 10వ తరగతి, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు, సంబంధిత కళాశాలలో చదువుతున్నట్లు అడ్మిషన్ నెంబర్, స్టడీ సర్టిఫికెటు, ట్యూషన్ ఫీజు స్వీకరణ పత్రం,ఆధార్ నెంబర్తో అనుసంధానమైన



సదరు విద్యార్థినీ యొక్క బ్యాంకు పాస్ పుస్తకము, ఆధార్ కార్డు నకలు తీసుకొని స్కాలర్షిప్స్. జీవోవి జి.ఐ.ఎన్ నేషనల్ స్కాలర్షిప్స్ పోర్టల్ వెబ్సైటు నందు డిసెంబర్ 31వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ , ప్రైవేటు ఇంజనీరింగ్ , డిప్లొమా కళాశాలల్లో చదువుకునే అన్ని వర్గాలకు చెందిన విద్యార్థినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లక్ష్యంతో ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేసుకోవాలి యాకూబ్ పాషా కోరారు. ఇతర సమాచారం కోసం 8520860785 ఫోన్ నంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

# లక్ష్మీదేవిపల్లి సిఐ ఏపీ కుమార్ ను సన్మానించిన డాక్టర్ మద్దెల శివకుమార్

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 11 (మనం ప్రతినిధి):** లక్ష్మీదేవి పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏపీ కుమార్ ను భారతరత్న సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దెల శివకుమార్ సత్కరించి అభినందించారు. దళితులు నిరుపేదలు బడుగు బలహీన వర్గాల ఫిర్యాదులను పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టితో పరిశీలించి పరిష్కరించాలని డాక్టర్ మద్దెల కోరారు. దళితులు నిరుపేదలు బడుగు బలహీన వర్గాల పట్ల ఇంకా సమాజంలో వివక్షత పక్షపాతం నిర్లక్ష్యం కొనసాగుతున్నదని వారు ఇచ్చిన ఫిర్యాదుల పట్ల పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టితో పరిశీలించి స్పందించి వారికి సత్వర న్యాయం చేకూర్చాలని అప్పుడే పోలీసు వృత్తికి నిజమైన సార్ధకత అని ఏపీ కుమార్ లాంటి యంగ్ డైనమిక్ అండ్ హ్యూమన్ టచ్ ఉన్న పోలీస్ అధికారుల ద్వారా అది సాకారం అవుతుందని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఆకాంక్షించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ తన అపరిమిత మేధస్సుతో రాజ్యాంగాన్ని రచించి అందులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలు మరియు ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలకు కూడా రిజర్వేషన్లను కల్పించి ఈ సమాజంలో ప్రతి ఒక్కరూ సమాన స్వాతంత్రాన్ని సమాన స్వేచ్ఛను సమానమైనటువంటి ప్రభుత్వ ఫలాలను పొందాలని సమానంగా జీవించాలని ఆకాంక్షించినటువంటి ఆశయాలను ఏ వ్యవస్థకు చెందిన అధికారులు మర్చిపోరాదని సమ సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆచార్య డాక్టర్ మద్దెల కోరారు. సన్మాన గ్రహీత ఏపి కుమార్ స్పందిస్తూ దళితులు నిరుపేదలు బడుగు



బలహీన వర్గాలు ఇచ్చిన ఫిర్యాదులను ప్రత్యేక దృష్టితో పరిష్కరిస్తామని సత్వరమే వారికి న్యాయం జరుగునట్లు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సింగరేణి జనరల్ మేనేజర్ అందెల ఆనందరావు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు చుంచుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంతోటి పాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# మధిర బిఆర్ఎస్ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తా...

చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారు బొమ్మెర రామ్మూర్తి

**మధిర, అక్టోబర్ 11(మనం న్యూస్):** మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్కతో జిల్లా మంత్రి పువ్వాడ అజయ్కి చీకటి ఒప్పంద ఉందని, అందుకే మధిరలో ఓడిపోయే బిఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించారని జిల్లా బీఆర్ఎస్ నేత బొమ్మెర రామ్మూర్తి అన్నారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో మధిరలో రామన్న ఎన్నికల్లో పోటీ చేస్తానని చెప్పారు. నవంబర్ 3న బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తానని తెలిపారు. తనకు మందకృష్ణ మాదిగతో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు వ్యక్తిగతంగా మద్దతు తెలిపారని, వారందరికీ కృతజ్ఞతలు అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర సరిహద్దునున్న మధిరలో తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేశానని, బిఆర్ఎస్ పార్టీలో అనేక సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని పనిచేశానని, పార్టీలో తనకు ప్రాధాన్యత ఇవ్వటం లేదని, పార్టీలో నేను ఏమీ నేరం చేశానో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంధ్రా రాజకీయాలపై మాట్లాడుతూ



చంద్రబాబును అక్రమంగా అరెస్టు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన అనుచరులు బొబ్బిలిపాటి బాబురావు, వినోద్ , అరవింద్ పవన్, తదితరులు పాల్గొన్నారు.

# మోదీనే గ్యారెంటీగా విశ్వకర్మ యోజన పథకం

## ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి బి ఎల్ వర్మ



**కల్లూరు, అక్టోబర్ 11( మనం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం బీసీ 18 ఉప కులాల సంక్షేమానికి విశ్వకర్మ యోజన పథకం ద్వారా ఎటువంటి గ్యారెంటీ లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీనే గ్యారెంటీగా మూడు లక్షల రూపాయల ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి బి ఎల్ వర్మ అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మండలంలోని కేంద్ర ప్రభుత్వం బీసీలకు కల్పిస్తున్న ఆర్థిక భరోసా గురించి వివరించారు. విశ్వకర్మ యోజన పథకానికి ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని మూడు లక్షల రూపాయల రుణ సదుపాయం పొందాలని కోరారు. చేతివృత్తులకు చేయూతగా ఈ పథకాన్ని తీసుకొచ్చారని బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని ఇప్పటికే ప్రధానమంత్రి 13వేల కోట్ల రూపాయలను బ్యాంకుల్లో జమ చేయడం జరిగిందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రుణ సదుపాయం ఇస్తామని అన్నారు. బిజెపి పార్టీ కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తూ దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ఇంచార్జ్ త్రిలోకేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి, ప్రభారి కనగాల వెంకట రామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్ నాయక్ , నున్న రవి, జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు, మున్నా మిశ్రా, ఖమ్మం ఎస్సీ మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదుగుల చిన్నికృష్ణ, జనరల్ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి అమ్మన మంచి కృష్ణమోహన్, సీనియర్ నాయకులు, దొడ్డపునేని కృష్ణయ్య, మండల ప్రధాన కార్యదర్శులు టి. పుల్లారావు, జి అనిల్, సుబ్బారావు, బిజెపి అభిమానులు, పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పోలింగ్ పర్సనల్స్ డేటా ప్రక్రియ పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 11 (మనం ప్రతినిధి):** శాసనసభ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ పర్సనల్స్ డేటా ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఎన్నికల విభాగం పర్యవేక్షకులకు సూచించారు. ఈ మేరకు బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఎన్ఐసి ( నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్) విభాగంలో



జరుగుతున్న పోలింగ్ పర్సనల్ డేటాని ఎంట్రీ ప్రక్రియ చేయడం జరుగుతున్నదని చెప్పారు. బుధవారం వరకు సుమారు 2118 మంది పోలింగ్ సిబ్బంది డేటా ఎంట్రీ చేయడం జరిగిందని చెప్పారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో 1095 పోలింగ్ కేంద్రాలకు రిజర్వ్ సిబ్బందితో కలిపి దాదాపు 5300 మంది సిబ్బంది వరకు అవసరమవుతుందని చెప్పారు. డేటా ఎంట్రీ ప్రక్రియపై నివేదికలు అందచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సిబ్బంది డేటా ఎంట్రీ ప్రక్రియను బుధవారం ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ధారా ప్రసాద్, డిటి రంగ ప్రసాద్, ఎన్ఐసి డిఐఓ సుశీల్ కుమార్, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ పరిశీలించారు.

# ఏజెన్సీ ప్రాంత హక్కులను పటిష్టంగా అమలు చేయాలి

ఏఎస్పీ జిల్లా అధ్యక్షుడు వి.సి దొర..

**కరకగూడెం, అక్టోబర్ 11 (మనం న్యూస్):** కరక గూడెం మండల కేంద్రం లో ఆదివాసీ సంఘాల సమన్వయ సమావేశం సుతారీ నాగేశ్వర రావు ఆధ్వర్యం లో జరిగింది. ఈ



సమావేశానికి ముఖ్య అతిథిగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు వి. సి దొర పాల్గొని మాట్లాడుతూ అన్ని సంఘాలు ఏకతాటి పై వచ్చి ఏజెన్సీ ప్రాంత హక్కుల కోసం ఉద్యమ కార్యాచరణ చేయాలని, రానున్న ఎన్నికలనీ దృష్టి లో ఉంచుకొని ఏజెన్సీ ప్రాంత హక్కులను, చట్టాలను అమలు పరిచేందుకు రాజకీయ పార్టీల మేనిఫెస్టో లో ప్రకటించే విధం గా ఒత్తిడి తీసుక రావాలన్నారు.అదే విధంగా గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షుడు గోగ్గలి రవి మాట్లాడుతూ ఆదివాసీ యువత ను పాలకులు చదువు కి ఉపాధి అవకాశాలు దూరం చేస్తున్నారు అన్నారు.ఈ సమావేశం లో గిరిజన అభ్యుదయ సంఘం,ఆదివాసీ సంక్షేమ పరిషత్,తుడుందెబ్బ,నాయకులు గోగ్గెలి రవి,గొగ్గలి కృష్ణ,శ్రీను,చందా రామకృష్ణ,గణేష్,వెంకట రమణ పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ సంబరాలు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 11 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ లో గల మహాత్మ జ్యోతిబాపూలే (బాయ్స్ ) స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ తమ్మళ్ల సునీత ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుక్రవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలకు సెలవు ఇస్తున్న నేపథ్యంలో ముందస్తుగా బతకమ్మ సంబరాలు జరుపుతున్నాము అని అన్నారు. సెప్టెంబరు, అక్టోబరు నెలలు తెలంగాణ ప్రజలకు పండుగల నెలలు. నెలలలో రెండు పెద్ద పండుగలు జరపబడతాయి. ఈ పండుగలకు కనీసం పదిహేను రోజులు అటువైపు, ఇటువైపు అంతా పండుగ సంబరాలు, కుటుంబ కోలాహలాలు, కలయకలతో నిండిపోయుంటుంది. ఈ పండుగలలో ఒకటి 'బతుకమ్మ పండుగ' రెండు దసరా (విజయ దశమి) అయితే బతుకమ్మ పండుగ మాత్రం, తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. తెలంగాణ సంస్కృతికి ప్రతీక.రంగు రంగుల పూలను త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.ఇలా దేని ప్రత్యేకత దానిదే తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, అన్నిలగలసి ఉంటాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చినా గత వెయ్యి ఏళ్లుగా బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఎన్నో చరిత్రలు, పురాణాలు మేళవిస్తారు.ఎన్నో చారిత్రక పాటలు పాడుతారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి సునీత వైస్ ప్రిన్సిపాల్ ఎన్ స్వరూప వార్డెన్ ఎస్ పద్మజ కోఆర్డినేటర్స్ కే సురేష్ కుమార్ ఎం రామకృష్ణ ఎం శ్రీను స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గడప గడపకు కాంగ్రెస్ పార్టీ రుద్రంపూర్ పంచాయతీలో విస్తృత ప్రచారం

– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 11 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ల మురళి,నాగేంద్ర త్రివేది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పాలన ప్రజలకు అన్యాయం చేసింది తప్ప, ప్రజలకు ఏమాత్రం న్యాయం జరగలేదని, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని, సీఎం కేసీఆర్ కేవలం హామీలు ఇవ్వడమే తప్ప ఆచరణలో అమలు చేయలేదని ఈ తొమ్మిదిన్నర ఏళ్లలో తెలంగాణ ప్రజలకు అర్థమైందని, అందుకే రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని తద్వారా రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకునూరి కనకరాజు ,కలకోటి ఐలయ్య,రాజు,నిరంజన్ రాజ్యలక్ష్మి సుప్రియ రాఘవి,కంజర్ల రాము.. దుర్గరాశి సతీష్ , ఖలీల్, ఆడెపు పండు, వెంకటేష్ అజయ్ ,కనకరాజు, డప్పు కుమార్ ,కొమరయ్య,పొంగులేటి శ్రీనివాస రెడ్డి యూత్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పని 200 రోజులకు పెంచాలి

... సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి



**నేలకొండపల్లి, అక్టోబర్ 11(మనం న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని దినాలను 200 రోజులకు పెంచాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం పెదపాక మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని, కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసి వ్యవసాయ కూలీల పొట్టలు కొట్టేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ నిధులు పక్కదారి పట్టించడంతో వ్యవసాయ కుటుంబాలకు పూర్తిస్థాయిలో పని దినాలు కల్పించలేకపోతున్నారన్నారు. చేసిన పనులకు సైతం బిల్లులు సకాలంలో చెల్లించక, ఏళ్ల తరబడి పెండింగ్లో ఉండడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సంబంధిత అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వ్యవసాయ కూలీల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కేంద్రం బడ్జెట్లో 264 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని, ఉపాధి హామీ కూలి రోజుకి 600 రూపాయలు ఇవ్వాలని, .పెండింగు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో సూపరెంటెండెంట్ భాస్కరరావుకు అందజేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దుగ్గి నరసింహారావు, పెదపాక నారాయణ, ఎం లక్ష్మి, బేబీ రాణి, రమాదేవి ,స్వామి, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతితోనే దేశాభ్యున్నతి బాలికలు చదువుల్లో రాణించాలి

**..ఎస్ఆర్ ట్రస్టు అధ్యక్షులు పరిశ పుల్లయ్య**



**ఖమ్మం, అక్టోబర్ 11(మనం న్యూస్):** మహిళా అభ్యున్నతితోనే దేశాభ్యున్నతి సాధ్యపడుతుందని ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో మహిళలు రాణించాలన్నారు. ఒకప్పుడు మహిళలకు ఏమి చేతనవుతుందన్న వారే మహిళలు శక్తి సామర్థ్యాలను చూసి అబ్బురపడుతున్నారని ఆయన కున్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బుధవారం కూసుమంచి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలకు బాలిక విద్యా సమాజ పురోగతి అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ప్రత్యేక అధికారి అజితకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో పుల్లయ్య మాట్లాడుతూ బాలికలు విద్యావంతులైతే మరింత ఉన్నతంగా, సంస్కారహితంగా విజ్ఞానంతో కూడిన సమాజం ఆవిష్కృతమవుతుందన్నారు. సమాజాన్ని అర్థం చేసుకునేందుకు, అవగాహన పెంచుకునేందుకు బాలిక విద్యా దోహదపడుతుందన్నారు. మూడు నాలుగు దశాబ్దాలుగా మహిళల విద్యకు సంబంధించి వచ్చిన గణనీయమైన మార్పు ఇప్పుడు అనేక అవకాశాలను అందుకునేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది పి. పద్మజ, లావణ్య, గీతాంజలి, ఉష, రాజకుమారి, నాగమణి, మంగమ్మ, ఎం. రాజేశ్వరి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీల ఉపాధి హామీ పథకానికి సమగ్ర చట్టం చేయాలి

**ప్రధాని మోడీ పాలనలో నిధుల కటాయింపులో కోతలు...**

**–వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు**



**ఖమ్మం, అక్టోబర్ 11(మనం న్యూస్:** ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం బడ్జెట్ తగ్గిస్తూ వస్తోందని, నేడు కేవలం 63 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని, దీని ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో ఉపాధి పనులు తగ్గిపోయి కూలీల జీవన, ఆర్థిక పరిస్థితులు దిగజారిపోయి ఉపాధి కోల్పోతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అఖిలభారత కమిటీ పిలుపుమేరకు ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో పరిపాలనా అధికారి అరుణకు ఉపాధి హామీ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, సంవత్సరానికి రెండు వందల రోజులు పనులు కల్పించాలని, రోజుకు 600 చొప్పున కూలి వేతనం ఇవ్వాలని, కేంద్ర బడ్జెట్లో 2,60,000 కోట్లను కేటాయించాలని కోరుతూ బుధవారం వినతిపత్రం అందచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన గృహలక్ష్మి పథకం సమగ్రవంతంగా అమలు చేయాలని, అర్హత కలిగిన వాళ్ళందరికీ ఇవ్వాలని, దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా కూలి బంధు, కూలి బీమా పథకాలు అమలు చేయాలని, వేసే కూలీలందరికీ సమగ్ర కూలి చట్టం, పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి పనులు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ. రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికలను ఆపటం ప్రభుత్వ, మేనేజ్మెంట్, కుట్ర

## ఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్





**ఇల్లందు, అక్టోబర్ 11 (మనం న్యూస్):** సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు వాయిదా వేయడం వెనుక ప్రభుత్వ, యాజమాన్య కుట్ర ఉందని ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం 2017 సంవ త్సరంలో నిర్వహించిన ఎన్నికల్లో గుర్తింపు సంఘంగా గెలిచిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాలుగు సంవత్సరాల కాల పరిమితితో గెలిచినప్పటికీ, అవినీతికర గెలుపుగా భావించి గుర్తింపు కాల పరిమితిని రెండు సంవత్సరాల కాలానికి పరిమితం చేసిందన్నారు. సింగరేణిలో తిరిగి 2019 వ సంవత్సరంలో ఎన్నికలు జరగాల్సి ఉండగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని ఆరు సంవత్సరాల కాలం పాటు స్ట్రక్చర్ /జె.సి.సి సమావేశాలు, ఎలాంటి పోరాటాలు లేకుండా, అగ్రిమెంట్లు లేకుండా టీబీజీకేఎస్ అధికారం లో కొనసాగిందన్నారు. దీని వల్ల కార్మిక వర్గానికి తీవ్ర మైన నష్టం జరిగిందన్నారు. కార్మిక సంఘాలన్నీ తిరగబడి 2022 వ సంవత్సరంలో 9 అంశా ల మీద అగ్రిమెంట్ చేసుకున్నప్పటికీ వాటి ని అమలు కాకుండా సింగరేణి యాజమా న్యం టీబీజీకేఎస్ తొక్కిపట్టాయని, ఆ కారణంగా కార్మిక పక్షపాతిగా ఎఐ టియుసి 2022వ సంవ త్సరంలో హైకోర్టును సంప్రదించి సింగరేణిలో వెంటనే ఎన్నికల నిర్వ హించాలని పిటిషన్ వేయగా,హైకోర్టు సింగల్ బెంచ్ మార్చి నెలలో సింగరేణి లో ఎన్నికలు పెట్టాలని యాజమాన్యా న్ని ఆదేశించిందన్నారు. యాజమాన్యం హైకోర్టు ఆదేశాన్ని ధిక్కరించి కంపెనీ ఉత్పత్తికి విఘా తం కలుగుతుందన్న సాకును చూపి జూన్ నెలలో ఎన్నికలు వాయిదాను కోరిందన్నారు. అంతేకాక తన మానస పుత్రిక యిన టీబీజీకేఎస్ కోర్టు కు పంపి అలాగే ఆరు జిల్లాల కలెక్టర్లు పోలీసు అధికారులతో సింగరేణి లో ఎన్నికలు నిర్వహిం చడానికి భద్రత కల్పించ లేమని సింగరేణి ఆరు జిల్లాల్లో నక్సలైట్ల ప్రభా వం అధికంగా ఉందని కోర్టును తప్పుదోవ పట్టించిందన్నారు. యాజ మాన్యం వైఖరిని అర్థం చేసుకున్న సింగిల్ బెంచ్ కోర్టు అక్టోబర్ 28న ఎన్నికలు పెట్టడానికి లేబర్ డిపార్ట్మెంట్ ను ఆదేశించిందన్నారు. దీంతో సకల ప్రభుత్వ శాఖ లను ప్రభావితం చేసి ఎన్నికలకు ముందుకు వచ్చినటువంటి కార్మిక సంఘాలను చీల్చి, కొన్ని సంఘాలతో అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎన్నిక లు పెట్టడానికి మాకు అభ్యంతరం లేదని రాయించుకొని కోర్టులో పిటిషన్ వేసిందని, మేనేజ్మెంట్ వేసిన ఈ అప్పీల్ పిటిషన్ ని హైకోర్టు కొట్టివేసిందని, ఈలోగా అక్టోబర్ 6,7 తేదీల్లో డిప్యూటీ లేబర్ కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేయగా 15 కార్మిక సంఘాలు ఎన్నికల్లో పాల్గొనడానికి సిద్ధప డుతూ నామినేషన్లు దాఖలు చేశాయి. దీనితో కలవరపడ్డ యాజమాన్యం ప్రభు త్వం టీబీజీకేఎస్ 13 కార్మిక సంఘాల అభి ప్రాయాల్ని జిల్లా కలెక్టర్లు ఎస్పీల ఉత్తరాలని పట్టు కుని హైకోర్టు పుల్బెంచీకి వెళ్ళింది.అసెంబ్లీఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన కారణంగా ఎన్నికలను వాయిదా వేయించడానికి ప్రభు త్వం, యాజమాన్యం కుట్ర పన్నిన సంగతి కార్మిక వర్గానికి అర్థ మైందన్నారు. డిసెంబర్ 27న జరిగే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని యాజమా న్య విధానాల్ని వ్యతిరే కిస్తూ కార్మిక వర్గ ప్రయో జనాలకు భిన్నంగా ప్రవ ర్తించిన కార్మిక సంఘాల ను చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు.నిత్యం కార్మికుల కోసం కంపెనీ రక్షణ కోసం కార్మిక వర్గ ప్రయోజ నాల కోసం పనిచేస్తున్న ఏఐటీయూసీ ఎన్నికల కోసం చేయగలిగినంత కృషి చేసిన విషయాన్ని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేసారు



# ప్రచారంలో దూసుకుపోతున్న బట్టా విజయ్ గాంధీ

## టికెట్ ఇస్తే గెలుపు ఖాయం

## ప్రజలు నుంచి విశేష స్పందన

బూర్గంపహాడ్ అక్టోబర్ 11 (మనం న్యూస్): కాంగ్రెస్ సీనియర్ నాయకులు బట్టా విజయ్ గాంధీ ప్రచారంలో దుచుకుపోతున్నారు. ప్రజల నుంచి విశేషణ స్పందన వస్తుంది. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం విజయ గాంధీ కష్టపడుతున్న తీరుని ప్రజలు నిశాంతగా పరిశీలిస్తున్నారు. ప్రజల కోసం కష్టపడే వారిని పట్టం కట్టాలని పినపాక నియోజకవర్గం ప్రజలు భావిస్తున్నారు. ఆ కోణంలోనే విజయ్ గాంధీ ప్రజల మనసును అర్థం చేసుకొని, ప్రజల కోసం అనేక పోరాటాలు చేస్తూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇటీవల కాలంలో విజయ్ గాంధీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. విజయ్ గాంధీ ఇస్తున్న హామీలు ,ప్రజా సమస్యలపై పోరాడుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారు. విజయ్ గాంధీ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయాలని ముఖ్యంగా మహిళలు, యువత కోరుకుంటున్నారు. విజయ్ గాంధీ తన ప్రచారంలో ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ ,సోనియా గాంధీ ఈ దేశం కోసం చేసిన కృషి ,తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ ప్రజల కోసం ఎలా కష్టపడ్డారు .కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు ఏమిటి అనేది ప్రజలకు వివరిస్తూ ప్రజలకు చేరువవుతున్నారు. అందులో భాగంగానే యువత,మహిళలు కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షలవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే కాంగ్రెస్ ఎమ్మెల్యేగా విజయ్ గాంధీని ప్రకటిస్తే మేమే స్వచ్ఛందంగా గెలిపించుకుంటాం అనే రీతిలో మహిళలు, యువత ,ప్రజలు కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకువెళ్లే విధంగా కార్యక్రమం ప్రారంభించారు. ప్రజా సమస్యలను సంక్షేమలను ప్రజల కోసం కృషి చేసేవారే నాయకులని అలాంటి వారిని ఎన్నుకోవడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ప్రజలు భావిస్తున్నారు.



# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

## ఒకరికి తీవ్ర గాయలు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 11 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భద్రాచలం నుండి కొత్తగూడెం వెళ్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అతివేగంగా వచ్చి ఎదురుగా వస్తున్న టీవీఎస్ ఎక్సల్ వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు 108 అంబులెన్స్ ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్స్ గాయపడ్డ వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# సింగరేణి లాభాల బోనసులో కాంట్రాక్టు కార్మికులకు వాటా ఇవ్వాలి

## ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ డిమాండ్




**ఇల్లందు, అక్టోబర్ 11 (మనం న్యూస్):** సింగరేణిలో 39వేల మంది పర్మినెంటు కార్మికులతో పాటు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు ఐక్యంగా శ్రమిస్తేనే కోట్ల రూపాయల లాభాన్ని సంస్థ సాధించిందని, లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకు బోనసు ఇవ్వ కపోవడం అన్యాయమని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో త్వరలో జరగబోతున్న ఎన్నికలలో కాంట్రాక్టు కార్మికులకు ఓటు హక్కు కల్పించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇల్లందు సింగరేణి సంస్థలో సిఎస్ పి వద్ద కాంట్రాక్టు కార్మికుల సమావేశం ఏ.మహేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొండపల్లి శ్రీనివాసు మాట్లాడుతూ భూగర్భ, ఉపరితల గనులలో అన్ని విభాగాలలో కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని ఉత్పత్తి, ఇతర విభాగాలన్నింటిలో పనిచేయడం వలన సంస్థ లాభాలను సాధిస్తుందని చెప్పారు. అలాంటిది కాంట్రాక్టు కార్మికులకు లాభాలలో వాటా చెల్లించకపోవడం అన్యాయమైందని ఆయన విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులకు ఓట్లు లేకపోవడం వల్ల జాతీయ కార్మిక సంఘాలు గుర్తింపు సంఘం పట్టించుకోవడంలేదని ఆయన ఎద్దేవా చేశారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో కాంట్రాక్టు కార్మికుల ఓట్ల కోసం ఆరాటపడుతున్న బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు కాంట్రాక్టు కార్మికుల విషయాన్ని పట్టించుకోకపోవడం దుర్మార్గమైందని విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులకు లాభాలలో బోనసును చెల్లించాలని, ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేందర్సాయి,లక్ష్మణ్,శ్రీనివాస్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పోలీస్ తనిఖీలు



**భద్రాచలం, అక్టోబర్ 11( మనం న్యూస్):** ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున వాహనాల తనిఖీలను పకడ్బందీగా చేపట్టాలని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. భద్రాచలం పట్టణం సమీపంలో గల బ్రిడ్జి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన చెకో పోస్టును బుధవారం ఏఎస్పీ పరితోష్ పంకజ్, టౌన్ సీఐ నాగరాజు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణ పరిధిలో నాలుగు చెకోపోస్టులను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. 24 గంటలు వాహనాల తనిఖీ కొనసాగుతుందని అన్నారు. చెక్ పోస్టు మీదుగా వెళ్తున్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, రవాణాపై నిఘా మరింత పటిష్టం చేయాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం,బంగారం,వెండి, పేలుడు పదార్థాలు, మారణాయుధాలు వంటి వస్తువులను రవాణాచేస్తే కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.తనిఖీల్లో పట్టుబడిన వాటికి సరైన ఆధారాలు చూపించాలన్నారు. ఎలాంటి ఆధా రాలు లేకుండా ఎట్టి పరిస్థితుల్లో డబ్బులు, బంగారం రవాణ చేయకూడదని అన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని రూ.50 వేలకు మించి తరలిస్తే సీజ్ చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఈ తనిఖల్లో టౌన్ ఎస్ఐ లు మధుప్రసాద్, పివీఎన్ రావు, విజయలక్ష్మి, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు గాయాలు





**ఆళ్లపల్లి, అక్టోబర్ 11 (మనం న్యూస్):** ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తిర్లాపురం గ్రామానికి చెందిన కుంజ నాగరాజు, మైలారం గ్రామానికి చెందిన ఈసం మోహన్ రావు ఇద్దరూ ద్విచక్ర వాహనంపై తిర్లాపురం గ్రామం వైపు వెళ్తుండగా రాయపాడు గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనం ఆళ్లపల్లి గ్రామానికి వచ్చే క్రమంలో గ్రామ శివారులో ఎదురెదురుగా ఢీకొనడంతో కుంజ నాగరాజు, ఈసంమ్మోహన్ రావులకు తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. వెంటనే గాయపడ్డ ఇరువురిని మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లగా పరీక్షించిన వైద్యులు ప్రథమచికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్ కు పంపించడం జరిగిందని తెలిపారు.

# 1న సిఎం సభను విజయవంత చేయండి

## ఎంపి కవిత, ఎంఎల్ఏ హరిప్రియ : సిఎం సభా స్థలం పరిశీలన



**ఇల్లందు, అక్టోబర్ 11(మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేగా హరిప్రియ నాయక్ గెలుపును కాంక్షిస్తూ, నవంబర్ ఒకటో తారీఖున ఇల్లందులో జరగబోయే సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభ జయప్రదం చేయాలని ఎంపీ మాలోత్ కవిత, ఎంఎల్ఏ హరిప్రయ కోరారు. ఇల్లందు పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే హరిప్రియ నాయక్. ఎంపీ మాలోత్ కవిత ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధిని గత నాలుగున్నర సంవత్సరాలలో చేసి చూపించిన హరిప్రియకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిఎం సభకు ఇల్లందు నియోజకవర్గంలోని యువకులు, యువకులు, మేధావులు, కార్మికులు, కర్షకులు, అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలివచ్చి ఇల్లందులో జరగబోయే సీఎం భారీ బహిరంగ సభను జయప్రదం చేయవలసిందిగా కోరారు.



ఈ కార్యక్రమంలో. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, జెకె శ్రీనివాస్ మనోహర్ తివాడి, సుదీర్ తోట్ల, బొమ్మెర వరప్రసాద్ లక్ష్మణ్ నాయక్ తాత గణేష్ ఆంతోటి అచ్చయ్య కంభంపాటి రేణుక శీలం రమేష్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయానికి కాంక్షిస్తూ విస్తృత ప్రచారం



**అశ్వాపురం, అక్టోబర్ 11 (మనం న్యూస్):** మండలంలోని మల్లెలమడుగు గ్రామ పంచాయతీ లో బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరుతూ గడప గడప కు బిఆర్ఎస్ అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ గోడ పోస్టర్లు డోర్ టూ డోర్ స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఈసంపల్లి పున్నారావు మందా హుస్సేన్ కడారి వేణు మందా నరసింహారావు కడారి శ్రీను కడారి శేఖర్ గాడిద మహేష్ సైదులు హరీష్ జు.హుస్సేన్ ఈసంపల్లి సురేష్ కాటూరి నవీన్ సాగర్ సుబ్బు తాళ్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.టి.సి ప్రయాణికులకు దసరా ఆఫర్

**ఆర్టీసీ బస్సులు ప్రయాణించండి**
**విలువైన బహుమతులు పొందండి**
**ఈ నెల 13 నుండి 24 తేదీల మధ్య 84 ప్రత్యేక బస్సులు**
**సాధారణ చార్జీలతో ఏర్పాటు**
**సెప్టెంబర్ నాటికి 2.30 కోట్ల లాభాలతో సత్తుపల్లి ఆర్టీసీ డిపో**
**డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి వెల్లడి**



**సత్తుపల్లి, అక్టోబర్ 11(మనం న్యూస్):** దసరాకు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు లక్కీ డ్రా నిర్వహించి ప్రత్యేక బహుమతులు యాజమాన్యం అందజేయనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, దసరా పర్వదినాన్ని ప్రోత్సహించుకోండి బస్సులలో ప్రయాణించే ప్రయాణికులు ప్రయాణం పూర్తి అయిన తర్వాత వారి టికెట్ వెనకాల ఫోన్ నెంబర్ రాసి ఆయా బస్టాండ్లలో ఏర్పాటుచేసిన బాక్సులలో వేసినట్లయితే తరువాత తీసే లక్కీ డ్రాలో ఖమ్మం రీజియన్ పరిధిలో పదిమంది విజేతలను ప్రకటించి ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. ఖమ్మం రీజియన్ పరిధిలో ఐదుగురు పురుషులు అయిదుగురు మహిళలను లక్కీ డ్రా విజేతలగా ప్రకటించి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ చేతుల మీదుగా 9900 రూపాయలు విలువ చేసే బ హు మ తు లు ఒ క్కొ క్క రి కి అం ద జే య డం జరుగుతుందన్నారు. తిరుపతి వెళ్లే బస్సు ప్రయాణికుల సౌకర్యార్థం సత్తుపల్లి డిపోకు ప్రతినెల 300 రూపాయలు విలువ చేసే దర్శనం టికెట్లు గతంలో 400 టికెట్లు ఉండేవి అని వాటిని 1000 వరకు అదనంగా ఇచ్చేటట్లు ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. ఈనెల 13 నుండి 24వ తేదీ వరకు దసరా సందర్భంగా 84 ప్రత్యేక బస్సులు సత్తుపల్లి డిపో నుండి సాధారణ చార్జీల తో నడపనున్నట్లు ఆమె తెలిపారు. సత్తుపల్లి డిపో సెప్టెంబర్ నెలలో 2.30 కోట్లు రూపాయలు లాభాల బాటలో ఉంది ఉద్యోగుల సమిష్టి కృషితో లాభాలను అర్జించినట్లు ఆమె తెలిపారు. సురక్షితమైన సుఖవంతమైన ప్రయాణం కొరకు ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణం చేయాలని ఆమె ఈ సందర్భంగా ప్రయాణికులకు సూచించారు..

# మార్కెట్ యార్డ్ లోనే పత్తి అమ్మకాలు జరపాలి

## దళారులను నమ్మి పత్తి రైతులు మోసపోవద్దు : ఏఎఫ్‌సి నిర్మల




ఇల్లందు, అక్టోబర్ 11 (మనం న్యూస్): ఇల్లందు పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని పత్తి రైతులు..మార్కెట్ యార్డ్ లో పత్తి అమ్మకానికి రావాలని ప్రతి రైతు స్వయంగా వచ్చి క్రయవిక్రయాలు జరపాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారి.ఏ ఎఫ్ సి. నిర్మల పేర్కొన్నారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొనుగోలు అనేది బయోమెట్రిక్ పద్ధతిలో, బ్యాంక్ అకౌంట్ ఆధార్ కార్డు లింక్ తో ముడిపడి ఉంటుందని, ప్రతి రైతుకు తన మొబైల్ నెంబర్ ఓటిపి ద్వారా కొనుగోలు జరుగుతుందని, మార్కెట్ యార్డుకి వచ్చే ప్రతి రైతు తనతో పాటు బ్యాంక్ బుక్కు, ఆధార్ కార్డు, మొబైల్ తప్పకుండా తీసుకుని రావాలని సూచించారు. రైతులు ఎవరి పేరు మీద అయితే భూమి పట్టా పాస్ పుస్తకం కలిగి ఉంటారో వారు మాత్రమే అమ్మకానికి రావాలని, భార్య పేరు మీద భూమి కలిగి ఉన్నప్పుడు అమ్మకానికి భర్త వచ్చిన చెల్లుబాటు కాదని కచ్చితంగా భార్య రావాలని సూచించారు. మధ్య దళారుల వద్ద అమ్మకాలు జరిపి మోసపోవద్దని, ప్రతి ఒక్కరూ మార్కెట్ యార్డ్ కు వచ్చి తమ పంటను అమ్మకాలు జరపాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో థర్డ్ గ్రేడ్ సెక్రటరీ ఇ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు సమస్య తీర్చండి

## తంగేడు గుంపు గ్రామస్తులు

**అన్నపురెడ్డిపలి, అక్టోబర్ 11(మనం న్యూస్):** అన్నపురెడ్డిపల్లి మండల పరిధి పెద్దిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీలో తంగేడు గుంపు కాలనీకి చెందిన పలు కుటుంబాలకు తాగునీరు సమస్యతో రోడ్డు ఎక్కి ధర్నాకు దిగారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం.. గత మూడు రోజులుగా తాగునీటి సమస్యతో తంగేడు గుంపు కాలనీ చెందిన పలు కుటుంబాలు మంచినీళ్ల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య గురించి పలుమార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేయగా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరు సమస్య తీర్చాలంటూ ఖాళీ బిందెలతో రోడ్డుపై ధర్నాకు మహిళలు దిగడంతో వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో స్థానిక ఎస్ఐ షాహీన చొరవతో గ్రామ ప్రజలకు తాగునీరు సమస్య గురించి హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.



# జేవిఆర్ కళాశాలలో అభినందన సభ



**సత్తుపల్లి, అక్టోబర్ 11(మనం న్యూస్):** జెవిఆర్ ప్రభుత్వ కళాశాలలో నూతనంగా నియామకం చేపట్టిన డా.కె.విజయ్ కుమార్ అనుమతితో గత ఐదు సంవత్సరాలుగా ఎఫ్ఎసి ప్రిన్సిపల్ గా విధులను నిర్వహించిన శ్రీ పానెం రామచంద్ర రావు గారికి అభినందన సభ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సభలో గత ఐదు సంవత్సరాల కాలంలో రామచంద్ర రావు గారు చేసిన కళాశాల అభివృద్ధిని కొనియాడుతూ అధ్యాపకులను అధ్యాపకేతర సిబ్బందిని, విద్యార్థులను సమన్వయం చేస్తూ కళాశాలకు న్యాక్ 'ఏ' గ్రేడ్ రావడానికి కారణమైన వారి సేవలను స్మరిస్తూ కళాశాల బృందం ఘనంగా సన్మానించారు. ఇదే వేదిక మీద 2018 వ సంవత్సరంలో కళాశాల సూపరిండెంట్ గా నియమితులైన శ్రీ బండి మోహన్ రావు జెవిఆర్ కళాశాల నుంచి పదోన్నతి పై అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పదోన్నతి పోంది ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాలలో నియమితులై తదుపరి సెప్టెంబర్ 30, 2023న పదవీ విరమణ పొందిన కారణంగా వారిని ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా అమలు చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, అక్టోబర్ 11 (మనం న్యూస్ ):** ఎన్నికల పరివర్తన ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె శశాంక పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎటువంటి సందేహాలున్న నివృత్తి చేసుకోవాలని ప్రతి మండల, డివిజన్, గ్రామ పంచాయితీల భవనాలలో ఇంకా ఏవైనా ఫోటోలు,క్యాలెండర్, స్టిక్కర్స్ ఉంటే తీసివేయాలని ప్రతీ సంక్షేమ,అభివృద్ధి పథకాలకు సంబంధించి రాజకీయ పార్టీల ఫోటోలు లేకుండా చూసుకోవాలని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై ప్రభుత్వ కార్యాలయాలలో క్రింది స్థాయి సిబ్బందికి అవగాహన కలిగించాలన్నారు. ఎలక్షన్ కోడ్ అమలుకు ముందు సాంక్షన్ అయి ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేసే విధంగా చూడాలని ఇంకా కొత్తగా సాంక్షన్ పనులకు పర్మిషన్ ఇవ్వవద్దని అన్నారు. ఎటువంటి అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియమాకాలు చేపట్టవద్దని కలెక్టర్ తెలిపారు. ప్రజావసరాలకు వాడే వాహనాల విషయంలో కోడ్ అమలును అధికారులు చూడాలని సూచించారు. కార్యాలయాల్లో ఓటర్ ఆవేర్నెస్ ఫోరం తయారు చేసుకోవాలని, ప్రతి ఒక్క జిల్లా అధికారి తమ కార్యాలయాలలో సిబ్బందితో ఓటర్ యాప్ లో తమ పేరును ఉన్నది లేనిది నిర్ధారించుకునేలా చూడాలన్నారు. రెండు నియోజక వర్గాల్లో ఓటర్లు ఉన్నారు.పోలింగ్ సిబ్బంది కొరకు కేపబులిటీని బట్టి సిబ్బందిని నియమించుకోవడం జరుగుతుందని అందులో ఎటువంటి మినహాయింపు ఉండదని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ రమాదేవి, ఆర్ అండ్ బి ఈ ఈ తానేశ్వర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరును ప్రభావితం చేయకుండా చూడాలి

## ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కే శశాంక



**మహబూబాబాద్, అక్టోబర్ :11 (మనం న్యూస్):** ఓటరును ప్రభావితం చేయుటకు ఎటువంటి కార్యక్రమాలను చేపట్టకుండా చూడాలని సెక్టోరియల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.బుధవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక ఎస్పీ జి.చంద్రమోహన్ తో కలిసి ఆర్ ఓ లు, సెక్టోరియల్ అధికారులు, తహసీల్దార్, పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరును ప్రభావితము చేయుటకు ఎటువంటి కార్యక్రమాలను చేపట్టకుండా చూడాలని సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి పెట్టాలని ఒత్తిడి లేని ఓటు నమోదుకు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ సమాచార కేంద్రాన్ని, ఈవియం హ్యాండిలింగ్ ఏవిధంగా చేయాలి అనే అంశాలపై అవగాహన చేసుకొని పని చేయాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు అయినటువంటి ర్యాంపులు, లైటింగ్స్, టాయిలెట్స్, త్రాగునీరు వంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు . అదేవిధంగా మునిసిపల్ ప్రాంతాలలో కమిషనర్ లు ఏర్పాట్లను చూసుకోవాలని అన్నారు. ఎన్నికల ఓటు హక్కు యొక్క స్వేచ్ఛా వినియోగంలో జోక్యం చేసుకునే ప్రయత్నం ఎన్నికలలో మితిమీరిన ప్రభావం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, ఆర్వోలు, సెక్టోరియల్ అధికారులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమగ్రాభివృద్ధికి మోడీ చేయూత




**తొర్రూర్, అక్టోబర్ 11 (మనం న్యూస్):** ప్రదాని నరేంద్ర మోడీ ఈ 9 ఏళ్ళలో 9లక్షల కోట్లు కేటాయించి తెలంగాణ సమగ్రాభివృద్ధి కి చేయూతనందిస్తున్నారని బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ ఆస్పిరెంట్ క్యాండీడేట్ కర్ర శ్రీనివాస్ రెడ్డి (కేఎస్ ఆర్ ) తెలిపారు. తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమగ్రాభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యమని తెలిపారు. ప్రదాని మోడీ తెలంగాణ కు జాతీయ పసుపు బోర్డు, సమ్మక్క సారక్క ల పేరుమీదుగా గిరిజన యూనివర్సిటీ ప్రకటించిన తరువాత రాష్ట్రం లో బీజేపీ గ్రాఫ్ పెరిగిపోయిందన్నారు. తెలంగాణ ప్రజలకు మోడీ పై, బీజేపీ పట్ల అపారమైన నమ్మకం, విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని, కేసిఆర్ సర్కారు అవినీతి, కుటుంబ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోందని, ఈ ఎన్నికల్లో కల్వకుంట్ల కుటుంబ పాలన అంతం కావడం ఖాయం అని జోస్యం చెప్పారు. ఈ గడీల పాలనలో బందీ తెలంగాణ తల్లి నీ విముక్తి చేసి తెలంగాణ లో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు గెలవడం కోసమే విలువలకు తిలోదకాలు ఇచ్చి లక్షల రూపాయలు ఎరజూపి ప్రతిపక్ష నేత లను సంతలో పశువులను కొన్నట్లు కొంటున్నారని, అనైతిక రాజకీయాలు చేస్తూ పాలకుర్తి లో ప్రశాంత వాతావరణం కలుషితం చేస్తున్నాడని ఆరోపించారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ ను ఖూనీ చేస్తున్న కుటుంబ పార్టీల కు ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదు అని తెలిపారు. బీఆర్ఎస్ కు ఓటేస్తే కాంగ్రెస్ కు ఓటేసినట్లేననీ, కాంగ్రెస్ కు ఓటేస్తే బీఆర్ఎస్ కు వేసినట్లే అని తెలంగాణ ప్రజలు విచక్షణ తో ఆలోచించి ఈ కుటుంబ పార్టీల కు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. బీజేపికి ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించి ఆశీర్వదిస్తే డబుల్ ఇంజన్ సర్కారు ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి ని పరుగులెత్తిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి,15వ అధికార ప్రతినిధి కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య, అర్బన్ ఉపాధ్యక్షుడు నడిగడ్డ ఉపేందర్, అర్బన్ కార్యదర్శి జలగం రవి,బీజేవైఎం అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్,సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరి కుంట్ల శివ,మండల నాయకులు పప్పుశెట్టి సంతోష్,భాస్కరాచారి, దేవరకొండ విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**కేసముద్రం, అక్టోబర్ 11( మనం న్యూస్):** కేసముద్రం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఇనుగుర్తి పశువైద్య అధికారి డా :అనిల్, కేసముద్రం పశువైద్య అధికారి డా:విజయకుమార్ ప్రారంభించారు. పాడి రైతులకు పశుగ్రాసాల పెంపకం, దూడల పెంపకం ,లింగ నిర్ధారణ వీర్యం ఎద లక్షణాలు గురించి రైతులకు వివరించారు. 69 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ కె రఘువీర్ గోపాలమిత్రలు కె ఉప్పలయ్య, సుధాకర్ ,పశు వైద్య సిబ్బంది గ్రామస్తులు పాడి రైతులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్

## పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది




**మహబూబాబాద్, అక్టోబర్ 11 (మనం న్యూస్):** మహబూబాబాద్ పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం ముందు మిషన్ భగీరథ పైప్ లైన్ లీకై నీరు వృధాగా పోతున్నా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడంలేదని స్థానికులు తెలిపారు. గత పది రోజులుగా నీరు వృధాగా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మున్సిపల్ అధికారులు చొరవ చూపి పైప్ లైన్ లీకుకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఆర్టిఏ కార్యాలయం వస్తున్న ప్రజలకు అసౌకర్యంగా ఉందని తక్షణమే మన మద్దతు చేపట్టాలని కోరారు .

# నేషనల్ మెయిన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ స్కీమ్ కు దరఖాస్తులు

**మహబూబాబాద్, అక్టోబర్ 11 (మనం న్యూస్):** నేషనల్ మెయిన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ స్కీముకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 –2024 విద్యా సంవత్సరం గాను ఎనిమిదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు ఆన్లైన్ ద్వారా చేసుకోవాల్సిందిగా కోరారు. 2022– 23 విద్యా సంవత్సరంలో 55 శాతం మార్కులతో పాస్ అయి ఉండి ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు అయితే 50 శాతం ఉండాలని, 2022– 23 విద్యా సంవత్సరంలో ఏడవ తరగతి పూర్తయి ఉండాలని, విద్యార్థులు జడ్పీ, లోకల్ బాడీ , గవర్నమెంట్, ఎయిడెడ్, స్కూల్స్ , మోడల్ స్కూల్ ,విద్యార్థులు అర్హులై ఉండాలని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయము రూ .350.000/ ఉండాలి ఎమ్మార్వో ద్వారా.సర్టిఫికెట్ జారీ చేసి ఉండాలి. పిహెచ్సి కాండిడేట్స్ అయితే జిల్లా మెడికల్ బోర్డు వారు చేసి సర్టిఫికెట్ జతపరచాలి. ఒరిజినల్ సెవెంత్ క్లాస్ మెమో సర్టిఫికెట్ జతపరచాలి. ీ ఇతర వివరాలకు ఏసీజీ మందుల శ్రీరాములు ను చరవాణి ద్వారా సంప్రదించాలని తెలిపారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని ఒక వ్యక్తి మృతి



**పెద్దవంగర, అక్టోబర్ 11(మనం న్యూస్):** అతివేగంతో వచ్చిన ఆర్టీసీ బస్సుకు ఒక వ్యక్తి రెండు గేదెల మరణాలకు దారి తీసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది, బుధవారం మండలంలోని చిన్నవంగర గ్రామ శివారు కిష్ట తండ దగ్గర సాయంత్రం 6:30 నుండి 7 గంటల సమయంలో అతివేగంతో హైదరాబాద్ నుండి తొర్రూర్ కు వస్తున్న ఆర్టీసీ బస్సు (నంబర్ ఏపీ 29 జెడ్ 1783 ) కిష్ట తండాకు చెందిన జాటోత్ జేత్రం (వయసు 55) తన వ్యవసాయ పొలం నుండి గేదెలను తోలుకొని ఇంటికి వస్తున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా అతివేగంతో వచ్చిన బస్సు ఢీకొనగా రెండు గేదెలు, ఒక దూడ అక్కడికక్కడే మరణించగా, తీవ్ర గాయాల పాలైన జేత్రంను తొరూర్ హాస్పిటల్ కు తీసుకుపోగా హాస్పిటల్లో మరణించాడని ధ్రువీకరించారు, మరణ వార్త విన్న కుటుంబ సభ్యుల ఆక్రందనలకు అంతేలేకుండా పోయింది, మిగతా వివరాలు తెలియాల్సి ఉంది.

# సింగరేణి నిర్వాసితులకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేస్తుంది

## ఈశాన్య రాష్ట్రాల సహాయ సహకార శాఖ మంత్రి బిఎల్ వర్మ



**సత్తుపల్లి, అక్టోబర్ 11(మనం న్యూస్):** సత్తుపల్లి పరిసర ప్రాంతాలలో సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్, వెంగళరావు నగర్, రేజర్ల, పరిసర ప్రాంత వాసులకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఉత్తర్‌ప్రదేశ్ చెందిన ఈశాన్య రాష్ట్రాల సహాయ సహకార శాఖ మంత్రి బిఎల్ వర్మ అన్నారు, బుధవారం ఎన్టీఆర్ నగర్ పరిసర ప్రాంతాల్లో సింగరేణి ప్రభావిత ప్రాంతం ఎన్టీఆర్ నగర్లో నిర్వాసితులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి నిర్వాసితుల పట్ల తెలంగాణ రాష్ట్ర స్థానిక నాయకులు సింగరేణి ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బాధితులకు కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల అయిన వెంటనే కమిటీ ఏర్పాటు చేసి సింగరేణి బాధితుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు , కేంద్ర ప్రభుత్వం పేదలు బడుగు బలహీన వర్గాలకు అనేక మౌలిక వసతులతో పాటు పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి ఇంటి కీ లక్షా నలభై వేల రూపాయలు కేంద్రం ఆర్థిక సహాయం అందజేస్తే రాయితీలు రూపం లో పేదలకు చెందాల్సిన డబ్బులను బీఆర్ఎస్ పార్టీ దారి మళ్లించి కాళేశ్వరం, వంటి ప్రాజెక్టులకు మళ్లించి అవినీతికి పాల్పడిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదేళ్ల కాలంలో పేద ప్రజల కు కనీసం రేషన్ కార్డు ఇవ్వలేకపోయిందని పేదలంటే బీఆర్ఎస్ పార్టీకి చిన్న చూపని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు రాష్ట్రంలో అమలుపరచడం లేదని, ఖమ్మం టు దేవరపల్లి హైవే నేషనల్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించి నేషనల్ గ్రీన్ ఫీల్ హైవే నిర్మాణం చేపడితే బీఆర్ఎస్ ప్రభుత్వం తాన ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఫోటోలను ప్రదర్శిస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు, సింగరేణి బాధితుల సమస్యలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం కమిటీని ఏర్పాటు చేసి సాధ్యమైనంత త్వరలో శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదల పక్షపాతి అని అమీషా సారథ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని అందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, బిజెపి నాయకురాలు ఉషారాణి, అరుణ్ కుమారి, మండల అధ్యక్షుడు పాలకుర్తి శ్రీనివాస్ రావు, శ్యామ్ సుందర్ నాయక్ , నందు వాయక్, రాష్ట్ర గిరిజన హక్కుల సంఘం నాయకులు రాజేష్, పలువురు బిజెపి నాయకులు, సింగరేణి ప్రభావిత నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు,.....

# ఒక్క అవకాశం ఇవ్వండి ..అభివృద్ధి చేసి చూపిస్తా

## కాంగ్రెస్ నాయకులు కొండూరి సుధాకర్

## సత్తుపల్లి గడ్డ రుణం తీర్చుకొనేందుకే ప్రజా జీవితంలోకి

## పొంగులేటి, తుమ్మల, మువ్వా, సంభాని సహకారం మరువలేనిది





**సత్తుపల్లి, అక్టోబర్ 11(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం వచ్చిందని, సత్తుపల్లి లో కాంగ్రెస్ జెండా ఎగరేసి తల్లి సోనియమ్మ కు కానుకగా ఇవ్వాలని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ అన్నారు. కొండూరు సుధాకర్ చేపట్టిన ' కాంగ్రెస్ పార్టీ విజయ సంకల్ప ప్రజా పాదయాత్ర ' 7 వ,రోజులో భాగంగా సత్తుపల్లి మండలం తుంబూరు గ్రామంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా తుంబూరు గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికారు. జై కాంగ్రెస్,జై తుమ్మల, జై పొంగులేటి, జై మువ్వా అనే నినాదాలతో తుంబూరు గ్రామం మారుమోగింది. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని బతుకమ్మ లతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా తుంబూరు సెంటర్ లో ప్రజలను ఉద్దేశించి కొండూరు సుధాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో తెలంగాణ తల్లి సోనియమ్మ ఇచ్చిన 6 గ్యారెంటీ లను అమలు చేస్తామని అన్నారు,తాను సత్తుపల్లి లో పుట్టి పెరిగానని. ఈ ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలని సత్తుపల్లి అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని అన్నారు, సత్తుపల్లి నియోజక వర్గంలో పెద్దలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు , సంభాని చంద్ర శేఖర్ సహకారం మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.....

# అభివృద్ధిని చూచి ఎమ్మెల్యే సండ్రని ఆశీర్వదించండి



**సత్తుపల్లి, అక్టోబర్ 11(మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సీఎం కేసిఆర్ సండ్ర వెంకట వీరయ్య ని ప్రకటించడంతో సండ్ర వెంకట వీరయ్య గెలుపును ఆకాంక్షిస్తూ సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2.వ వార్డులో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మోనార్క్ రఫీ, స్థానిక వార్డు కౌన్సిలర్ మేకల భవాని నరసింహారావు, మాధురి మధు, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకం రాజు, పలువురు బీ ఆర్ యస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి చెక్ పోస్ట్ వద్ద మద్యం పట్టివేత....

## -పోలీస్ తనిఖీలు ముమ్మరం,మహిళ పై కేసునమోదు

## – దంతాలపల్లి ఎస్ఐ సి హెచ్ రమేష్ బాబు



**దంతాలపల్లి, అక్టోబర్ 11(మనం న్యూస్):** రాష్ట్రం లో ఎన్నిక కల కోడ్ అమలు లోకి రావడంతో కలెక్టర్ ఉన్నత అధికారుల ఆదేశానుసారం మహబూబాబాద్ జిల్లా చివరి గ్రామం వేములపల్లి స్టేజి వద్ద సూర్యాపేట జిల్లా బార్డర్ లో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు దంతాలపల్లి ఎస్ఐ సి హెచ్ రమేష్ బాబు తెలియజేసారు. వాహనాలను తనిఖీ చేస్తుండగా ఆసమయం లో బుధవారం పడమటి గూడెం గ్రామానికి చెందిన జాలా పద్మ ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుకున్నట్లు , మద్యం విలువ18000 వేల రూపాయలుగా తెలియజేసారు. ఆమె పై కేసునమోదు చేసినట్లు తెలియజేసారు. అక్రమంగా మందు డబ్బులు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు అనిల్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఈవియం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, అక్టోబర్ 11 (మనం న్యూస్):** ఈవీఎం గోడౌన్ లను ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కె శశాంక బుధవారం తనిఖీ చేశారు. పట్టణంలోని ఐ.డి.ఓ.సి దగ్గరలోని ఈవియం గోదాం ను అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ తనిఖీ సందర్భంగా కలెక్టర్ స్ట్రాంగ్ రూం, గోదాం సీలు, సిసి కెమెరాలు పరిశీలించారు. గోదాం వద్ద పటిష్ట నిఘా ఉండాలని, వీడియో రికార్డింగ్ ఎప్పటికప్పుడు భద్రపరచాలని అన్నారు.ఈ తనిఖీలో మహబూబాబాద్ ఆర్డీఓ అలివేలు, తహసీల్దార్ బి భగవాన్ రెడ్డి, ఎలెక్షన్ సూపరింటెండెంట్ పవన్, రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



**పెద్దవంగర, అక్టోబర్ 11, (మనం న్యూస్):** మండలంలోని గంట్లకుంట్ల గ్రామంలో ఇటీవల మరణించిన బండి సోమయ్య, బత్తుల వెంకటయ్య, సాయిని నరసమ్మ మరియు జాటోత్ బాలు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య పరామర్శించారు, అనంతరం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకొని ఇంటికి వచ్చిన దురుసోజు హనుమాచారిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్చార్జి ఎర్రబెల్లి గోపాలరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరిరావు, రైతు కోఆర్డినేటర్ సోమారెడ్డి, ఎన్నారై పాకనాటి సునీల్ రెడ్డి, సర్పంచ్ చింతల భాస్కర్, ఈరెంటి శ్రీనివాస్, పులిగిల్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విడుదలకు అర్హులైన ఖైదీల కేసులను విచారించాలి

## ప్రిన్సిపల్ జిల్లా జడ్జి చంద్రశేఖర ప్రసాద్



**మహబూబాబాద్, అక్టోబర్ 11 (మనం న్యూస్):** జిల్లాలో ఎక్కువ కాలం జైలులో ఉన్న ఖైదీలలో విడుదలకు అర్హులైన వారి కేసులను విచారించాలని ప్రిన్సిపల్ జిల్లా జడ్జి జడ్జి చంద్రశేఖర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ప్రిన్సిపల్ జిల్లా జడ్జి ఆధ్వర్యంలో అండర్ ట్రయల్ ప్రిసనర్స్ కమిటీ మీటింగ్. కోర్టుల సముదాయంలో నిర్వహించారు. ప్రిన్సిపల్ జిల్లా జడ్జి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ కె.శశాంక, జిల్లా ఎస్పీ జి.చంద్రమోహన్, సురేష్ సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ ,సబ్ జైల్ సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాస్ సభ్యులుగా ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ. జిల్లాలో ఎక్కువ కాలం జైలులో ఉన్న ఖైదీలలో విడుదలకు అర్హులైన వారి కేసులు విచారించి ఏవిధంగా విడుదల చేయాలనే ఉద్దేశ్యంతో సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, క్రైమ్ బ్యూరో సి.ఐ.సి.హెచ్ శ్రీనివాస్,లైజన్ అధికారి ఎస్.ఐ వెంకటాచారి పాల్గొన్నారు.